
# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





జూలై నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
- మంత్రి నిమ్మల వెల్లడి

9

ప్రజాచైతన్యానికి నాంది యువగళం : పల్లా





# సమస్యలెన్నున్నా.. సంక్షేమం పక్కా!

- ప్రజల కష్టాన్ని నేను తీసుకుని నమ్మకాన్ని నిలబెడతా
- గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం..
- ఆర్థిక ఆరోగ్య సూచీలో బీహార్ కన్నా పతనం
- ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయి

- నాడు నేను చెప్పిందే... నేడు నీతి ఆయోగ్ నిర్ధారించింది
- గతంలో ఎన్నడూ చూడని దారుణ ఆర్థిక పరిస్థితి..
- సమస్యలు అధిగమిస్తూ.. సంక్షేమం, అభివృద్ధి సాధిస్తా
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య సూచీపై సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

2

## ప్రజలే ఫస్ట్..!

- వారి అంచనాల మేరకు పనిచేయాలి: సీఎం
- పథకాల ప్రజాభిప్రాయంపై సీఎం సమీక్ష
- 10 అంశాలపై ఐవీఆర్ఎస్‌తో అభిప్రాయ సేకరణ
- పింఛన్లు పంపిణీపై 90.2 శాతం సంతృప్తి
- ధాన్యం సేకరణలో 89.92 శాతం రైతుల సంతృప్తి

4



## ఇంటింటా ఏఐ ప్రొఫెషనల్

- అదే కూటమి ప్రభుత్వ ఆశయం
- టెక్నాలజీని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం
- సాంకేతికతతో మెరుగైన ప్రభుత్వ సేవలు
- శాఖల డేటా ఆర్టీజీఎస్‌తో అనుసంధానం
- రియల్ టైమ్‌లో పరిష్కారాలు
- త్వరలో వాట్సాప్ గవర్నెన్స్
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

3

# యువగళం హామీలన్నీ నెరవేరుస్తా

- పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా
- 7 నెలల పాలనలో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు
- స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు
- జగన్‌పై ఆ పార్టీ నాయకులకే నమ్మకం లేదు
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలే ప్రసక్తే లేదు



- 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు!
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం
- సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో ఆలస్యమైనా నిజం గెలుస్తుంది!
- విశాఖలో విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్

5



## కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

- అందరికీ పార్టీయే సుప్రీం
- ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలి
- కార్యకర్తలకు అండగా నిలవాలి
- ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నేతలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

7

## విశాఖలో మంత్రి లోకేష్ 57వ రోజు ప్రజాదర్బార్

- వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరణ
- పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



6

యువగళం పాదయాత్ర..

## చెదరని జ్ఞాపకం

- నాటి కన్నీటి గాథలు, ఇచ్చిన హామీలు అన్నీ గుర్తున్నాయ్
- ఎక్స్‌లో మంత్రి లోకేష్

7

రాజధాని గ్రామాల పరిధిలో


## రిజిస్ట్రేషన్ విలువ పెంపు ఉండదు

- ఫిబ్రవరి 1 నుండి అమల్లోకి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు
- త్వరలో తల్లికి వందనంతోపాటు మిగిలిన హామీలు అమలు
- ఆనాడు నైరాశ్యంలో ఉన్న ప్రజలకు ఆశాదీపంలా యువగళం
- మీడియాతో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

3

# సమస్యలెన్నున్నా.. సంక్షేమం పక్కా!

- ప్రజల కష్టాన్ని నేను తీసుకుని నమ్మకాన్ని నిలబెడతా
- గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం..
- ఆర్థిక ఆరోగ్య సూచీలో బీహార్ కన్నా పతనం
- ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయి
- నాడు నేను చెప్పిందే... నేడు నీతి ఆయోగ్ నిర్ధారించింది
- గతంలో ఎన్నడూ చూడని దారుణ ఆర్థిక పరిస్థితి..
- సమస్యలు అధిగమిస్తూ.. సంక్షేమం, అభివృద్ధి సాధిస్తా
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య సూచీపై సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



అమరావతి (చైతన్య రథం): ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వమిది. ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరతాం. కాస్త ఆలస్యమైనా, ఆర్థిక సమస్యలున్నా పథకాలు పక్కా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, కోలుకోలేనంతగా విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. చివరికి ఆంధ్రప్రదేశ్‌కు అప్పులు కూడా పుట్టని స్థితికి దిగజార్చారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రుణాల రీ షెడ్యూలింగ్ చేయాల్సిందిగా బ్యాంకులను కోరాల్సిన దుస్థితి తీసుకువచ్చారన్నారు. ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోందని, 7 నెలల్లో తీసుకున్న చర్యలతో వృద్ధి రేటు పెరిగిందన్నారు.

వృద్ధి రేటు ఎంత సాధించగలిగితే అంతగా ఆదాయం వస్తుందన్నారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య సూచీని వివరించారు. ప్రజలకు తాను ఒకటే హామీ ఇస్తున్నానని, తాము చెప్పిన హామీలు నెరవేర్చడమే కాకుండా.. ఇంకా మెరుగైన పాలన అందిస్తామని, ఇందుకు రాష్ట్రంలో సుస్థిరపాలన అవసరమని అన్నారు. 2019లో టీడీపీ కొనసాగివుంటే వృద్ధి రేటు పెరిగేదని వివరించారు.

## ఎంత ఆదాయం వస్తే.. అంత సంక్షేమం

రాష్ట్రానికి ఎంత రెవెన్యూ వస్తే.. సంక్షేమానికి అంతలా ఖర్చు చేయొచ్చని చెప్పిన ముఖ్యమంత్రి... రాబోయే రోజుల్లో ఎక్కువ మూలధన వ్యయం చేస్తామని, ఆదాయం మార్గాలను అన్వేషిస్తామని.. మళ్లీ అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేస్తామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, తలసరి అప్పులు తగ్గించడం.. తమ ముందున్న లక్ష్యాలన్నారు. "మూడుసార్లు సీఎంగా ఉన్నప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు వస్తున్నాయి. ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కంట్రోల్‌లోకి రాలేదు. తప్పకుండా గాడిన పెడతాం. కేంద్రం ఆదుకోబట్టే కొంతమేరకు ముందుకెళ్తున్నాం. అమరావతి, పోలవరం పనులు సాగుతున్నాయి. స్టీల్ ప్లాంట్‌కు నిధులిచ్చారు" అని సీఎం వెల్లడించారు.

## మన ఆరోగ్యంలానే... రాష్ట్ర ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

మన ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకున్న విధంగానే రాష్ట్ర ఆరోగ్య పరిస్థితినీ పరీక్షించుకోవాల్సి ఉంటుంది. ఒక్కో రోగికి వెంటనే స్టంట్ లేదా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు ఆసుపత్రుల్లో చెప్తుంటారు. ఇప్పుడు రాష్ట్ర పరిస్థితి కూడా అలానే ఉంది. ఇప్పటికే శ్వేతపత్రంలో అప్పులన్నీ వివరించాం. ఎవరూ ఊహించని విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు. నీతి ఆయోగ్ నివేదికలు ఈ విధంగా ఉన్నాయి. కేంద్రం ఇచ్చిన నిధులకు యూసీలు కూడా ఇవ్వలేదు.

## అసమర్థ పాలనతో రాష్ట్రం అధోగతి

అన్ని రాష్ట్రాలతోపాటు ఏపీ ఆర్థిక ఆరోగ్య పరిస్థితిపై నీతి ఆయోగ్ నివేదిక విడుదల చేసింది. దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చి 30 ఏళ్లు అయింది. 1994-95 మధ్య టెక్నాలజీ వచ్చింది. పాలకులు, పాలసీలు రూపొందించేవారు చిత్తశుద్ధితో పనిచేస్తే దేశంలో అన్ని రకాల సమస్యలు పరిష్కారమవ్వడమే కాకుండా ప్రజల భవిష్యత్తు బంగారమవుతుంది. కానీ అసమర్థ, చేతకాని తనంతో పాలన చేస్తే రాష్ట్రం అధోగతిపాలవుతుంది. ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తే ఎవరం ఏ పనీ చేయలేము. ఆనందంగా ఉండలేం.

ఇంటి ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుంది. అలాగే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించినప్పుడు ప్రజలకు కూడా ఇబ్బందులు వస్తాయి. సంక్షేమాన్ని అందించలేం. ప్రజలపై పన్నుల భారం పడుతుంది. అప్పులు కట్టడానికి మళ్లీ అప్పులు చేయాలి. అభివృద్ధి చేయడానికి డబ్బులు ఉండవు. విషవలయంలో చిక్కుకుంటే ప్రజలు ఇబ్బంది పడతారు. ఇదే విషయాన్ని నీతి ఆయోగ్ తన నివేదిక ద్వారా తెలియచేసింది. నీతి ఆయోగ్ నివేదికను స్వాగతిస్తున్నా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఐదు ప్రధాన సూచికలపై నీతి ఆయోగ్ ఫోకస్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 2022-23 ఆర్థిక సంవత్సరంలో నీతి ఆయోగ్ సర్వే చేసింది. 2014-19 మధ్య పరిస్థితులను అధ్యయనం చేసింది. దీంతోపాటు ఆర్థిక సంస్కరణలు వచ్చినప్పటి నుంచి చేస్తే బాగుండేది. ఎవరి పాలనలో పరిస్థితి ఎలా ఉందో తెలిసేది. 5 ప్రధాన సూచికలు, 9 మైనర్ సబ్ ఇండికేటర్ల ఆధారంగా నీతియో ఆయోగ్ సర్వే చేసింది. వాటిలో... ఉత్పాదక వ్యయం, రెవెన్యూ లోటు, వడ్డీ చెల్లింపులు, ప్రస్తుత రుణాలు, రుణ సామర్థ్యం, జీఎస్డీపీ వృద్ధి తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకుని నీతి ఆయోగ్ నివేదిక రూపొందించింది.

## బీహార్ కన్నా ఏపీ పతనం

ఆర్థిక ఆరోగ్య సూచీ-2025లో ఒడిసా 67.8 స్కోర్‌తో మొదటిస్థానంలో ఉంటే ఏపీ 20.9 స్కోర్‌తో అట్టడుగున ఉంది. మన రాష్ట్రం కంటే ఒడిస్సా 3 రెట్లు అధికంగా ఉంది. గతంలో బీహార్‌తో పోల్చేవాళ్లం. కానీ బీహార్ కూడా ఏపీకంటే ఆర్థికంగా బాగుంది. గత ప్రభుత్వం అప్పు తీసుకుని తిరిగి చెల్లించే పరిస్థితి రాష్ట్రానికి లేకుండా చేసింది. బ్యాంకులు, రుణాలిచ్చే సంస్థలు రాష్ట్రానికి డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే గత ప్రభుత్వం ఎమ్మార్వో కార్యాలయాలు, ప్రభుత్వ భూములు తనఖా పెట్టింది. మద్యం ఆదాయాన్ని చూపించి అప్పులు తీసుకొచ్చింది. ప్రజల ఆస్తులను ఇష్టానుసారంగా తాకట్టు పెట్టారు. నీతి ఆయోగ్ ఈ సర్వేను మన రాష్ట్రాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని చేయలేదు, దేశ ఆర్థిక స్థితిని తెలుసుకునేందుకు చేసిందని చంద్రబాబు వివరించారు.

*2014-19తో పోల్చుకుంటే గడిచిన ఐదేళ్లలో మూలధన వ్యయం 60శాతం దిగజారింది. రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతలుపడ్డాయి. వాటిని పూడ్చడానికి భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. మొత్తం మూలధన వ్యయంలో టీడీపీ ప్రభుత్వం రూ.60,879 కోట్లు ఖర్చు చేస్తే.. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.24,267 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.*

*"మేము చేసిన సంస్కరణలు కొనసాగించినట్లైతే వృద్ధి రేటు 15 శాతానికి చేరుకోవడంతోపాటు రూ.7 లక్షల కోట్ల సంపద సృష్టి జరిగేది. రూ.76 వేల కోట్ల ఆదాయం వచ్చి ఉండేది. అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేది కాదు. తలసరి ఆదాయంలో 2018-19కి 13.21 శాతం గ్రోత్ రేట్ సాధించగా, 2023-24 నాటికి కేవలం 9.61 శాతం తగ్గింది. అంటే వైసీపీ హయాంలో 3.6 శాతం మేర తలసరి ఆదాయంలో గ్రోత్ రేట్ తగ్గింది.*

| రంగం | 2014-19 (కోట్లలో) | 2019-24 (కోట్లలో) |
|---|---|---|
| నీటి పారుదల | 47,383 | 20,752 |
| రవాణా, రోడ్లు భవనాలు | 8,863 | 1357 |
| సోషల్ వెల్ఫేర్ | 1045 | 405 |
| మహిళలు, చిన్నారులు, సిటిజన్లకు | 375 | 186 |
| ఐటీ, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్ | 289 | 0 |
| పరిశ్రమలు, కామర్స్ | 1142 | 965 |
| ట్రైబల్ వెల్ఫేర్ | 609 | 229 |
| మౌలిక వసతులు, పెట్టుబడులు | 732 | 372 |

## అభివృద్ధికి పైసా ఖర్చు చేయలేదు

మూలధన వ్యయంలో 10 శాతం కూడా అభివృద్ధికి ఖర్చు చేయలేదు. మూలధన వ్యయంలో సామాజిక సేవారంగంలో 2018-19లో రూ.2,369 కోట్లు ఖర్చు చేస్తే, 2022-23లో కేవలం రూ.360 కోట్లు మాత్రమే వెచ్చించారు. ఎకనమిక్ సర్వీస్‌లో 2018-19లో రూ.16,691 కోట్లు వ్యయం చేయగా, 2022-23లో రూ.6,684కోట్లు మాత్రమే వ్యయం చేయడం గత ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుంది. 2019-24 మధ్య ఆదాయం, అప్పులు పెరిగాయి. అయినా మూలధన వ్యయంపై తక్కువ వ్యయం చేసి అభివృద్ధిని అటకెక్కించారు. ఆర్థిక వ్యయం వ్యవసాయం, ఇరిగేషన్, పరిశ్రమలు, ఎనర్జీ, రవాణా, గ్రామీణాభివృద్ధితో పాటు మరికొన్ని విభాగాలు ముఖ్యమైనవి ఉంటాయి. సామాజిక సేవ, సామాజిక భద్రత- సంక్షేమం, విద్య, వైద్యం మొదలైనవి వస్తాయి.

సామాజిక సేవలో కూడా గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. గిరిజనులకు, ఎస్సీలకు ఎక్కువ వ్యయం చేశామని చెప్పారు. అలా చేయకపోగా వచ్చిన డబ్బులు ఏంచేశారో తెలియడం లేదు. ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసి పెట్టారు. 2022-23లో మొత్తం ఖర్చు, తెచ్చిన అప్పులు రూ.67,985 కోట్లు.... అందులో రూ.7,244 కోట్లు మాత్రమే మూలధన వ్యయానికి ఖర్చు చేశారు. తెచ్చిన అప్పుల్లో కనీసం సగమైనా మూలధన వ్యయానికి ఖర్చు చేస్తేనే ఆదాయం పెరుగుతుంది. అప్పులు తెచ్చి జల్సాలు చేస్తే ఏవిధంగా ఆదాయం పెరుగుతుంది? అని ముఖ్యమంత్రి నిలదీశారు.

## కేంద్ర నిధులు దారి మళ్లించారు

రాష్ట్ర సొంత ఆదాయం 2018-19కి 17.10 శాతం ఉంటే 2022-23కి 9.80 శాతానికి పడిపోయింది. ప్రభుత్వ అప్పులు 16.5 శాతం పెరిగాయి. రెవెన్యూ లోటు 2018-19 మధ్య 13.4 శాతం ఉంటే 2022-23కి 16.2కు పెరిగింది. కార్పొరేషన్ల ద్వారా కూడా అప్పులు చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు మళ్లించారు. రుణ సామర్థ్యం స్కోర్ 2014-19కి 22.7 ఉంటే 2022-23 నాటికి సున్నాకు పడిపోయింది. ఆర్థికంగా ఎదిగే మంచి రాష్ట్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టారు. 2014-19 మధ్య తెచ్చిన రూ.1,35,106 కోట్ల అప్పుల్లో ఏటా సగటున 59.15 శాతం మూలధన వ్యయానికి ఖర్చుచేశాం. కానీ గత ప్రభుత్వం రూ.3,06,606 కోట్లు అప్పులు చేసి కేవలం రూ.69,117 కోట్లు మాత్రమే మూలధన వ్యయానికి ఖర్చు చేసింది. వైసీపీ ప్రభుత్వం కంటే టీడీపీ ప్రభుత్వంలో 36.61 శాతం అదనంగా మూలధన వ్యయం చేశాం.

టీడీపీ ప్రభుత్వంలో ప్రధాన రంగాలపై ఎక్కువగా ఖర్చు చేశాం. వైసీపీ ప్రభుత్వానికి, టీడీపీ ప్రభుత్వానికి ప్రధాన రంగాలపై చేసిన మూలధన వ్యయంలో చాలా తేడా ఉంది.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని మరువలేదు

సుదీర్ఘమైన కసరత్తు చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను సిద్ధం చేశాం. అప్పటికి వృద్ధి రేటు 15శాతం సమాధైతే తలసరి ఆదాయం 45,787 డాలర్లకు చేరుతుంది. ఏపీకి 15 శాతం పైగా గ్రోత్ రేట్ సాధిస్తేనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయి. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం. దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.895 కోట్లు విడుదల చేశాం. తొలి 100 రోజుల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 204పైగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదలకు భోజనం పెడుతున్నాం. మెగా డీఎస్సీని ప్రకటించాం. రాష్ట్రాభివృద్ధికోసం ఉచిత ఇసుక, క్లీన్ ఎనర్జీ, నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎమ్ఎస్ఎంఈ పాలసీలను ప్రకటించాం. ఉద్యోగులకు సమయానికి పెన్షన్లు, జీతాలు అందిస్తున్నాం.

## 7 నెలల్లో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు

గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం. మూలధన వ్యయంపై ప్రత్యేక దృష్టి పెట్టి రూ.8,258 కోట్లు ఇరిగేషన్, రోడ్లు, ఇతర పనులు చేసి సంపద సృష్టికి బాటలు వేస్తున్నాం. రూ.1,443 కోట్ల నిధులను స్థానిక సంస్థల బలోపేతానికి, 73 కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.9,015 కోట్లు విడుదల చేశాం. గత ప్రభుత్వం పెట్టిన పాత బకాయిలు రూ.22,252 కోట్లు విడుదల చేశాం. ఇంకా చెల్లించాల్సినవి చాలా ఉన్నాయి. 7 నెల కాలంలో ప్రత్యేక దృష్టి పెట్టి రూ.6,35,568 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దీని ద్వారా 4,10,125 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఎన్నికల ముందు మేము చెప్పిన 20 లక్షల ఉద్యోగాల కోసం కసరత్తు చేస్తున్నాం. గూగుల్ వంటి ప్రముఖ సంస్థల రాకతో 10 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు వస్తాయి. అన్ని వ్యవస్థలను పునరుద్ధరించి పరుగులు పెట్టించేలా కార్యక్రమాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇంటింటా ఏఐ ప్రొఫెషనల్

## అదే కూటమి ప్రభుత్వ ఆశయం

- టెక్నాలజీని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం
- సాంకేతికతతో మెరుగైన ప్రభుత్వ సేవలు
- శాఖల డేటా ఆర్టీజీఎస్‌తో అనుసంధానం
- రియల్ టైమ్‌లో పరిష్కారాలు- త్వరలో వాట్సాప్ గవర్నెన్స్
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి కుంటుంబంలోనూ ఏఐను విరివిగా ఉపయోగించుకునేలా రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏవిధంగా చేరుతున్నాయి? ఎక్కడైనా లోపాలున్నాయా? ఉంటే ఎందుకున్నాయి? దానికి పరిష్కార మార్గాలేమిటి? అనేవి రియల్ టైమ్‌లో విశ్లేషించాలన్నారు.

### 15శాతం వృద్ధి సాధనే లక్ష్యం

15నుంచి 20శాతం మధ్య వృద్ధి సాధనే లక్ష్యంగా ప్రభుత్వ శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖలు టెక్నాలజీని సమర్ధవంతంగా వినియోగించుకుని పనితీరు మెరుగుపరచుకోవడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గూగుల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్‌తో తమ డేటాను అనుసంధానం చేస్తే దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విశ్లేషించి ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేయదగ్గ విషయాలను గూగుల్ సంస్థ సూచిస్తుందని తెలిపారు.

### త్వరలో వాట్సాప్ గవర్నెన్స్

వాట్సాప్ గవర్నెన్స్ సేవలు త్వరలోనే ప్రారంభించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు కూడా వాట్సాప్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పించాలన్నారు. అయితే ఈ సర్టిఫికెట్ల జారీ ద్వారా ఎలాంటి అపోహలకు విమర్శలకు తావివ్వకుండా పగడ్బంధీగా చేయాలన్నారు.

### వేగంగా డేటా అనుసంధానం

ప్రభుత్వంలోని అన్ని శాఖల డాటాను అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నట్టు ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె దినేష్‌కుమార్ తెలిపారు. సేకరించిన డేటా ఆధారంగా ప్రతి గ్రామానికీ ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని 40 శాఖలకు సంబంధించి వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతుల వద్ద ఉన్న డేటాను సేకరించి అనుసంధానిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డేటాలో లేకుండా ఉన్న పౌరుల డేటాకు కూడా కొత్తగా సేకరించామని తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని పౌరులను గుర్తించి వారినీ వివరాలు కూడా సేకరించామన్నారు. 2024 సెప్టెంబరులో రాష్ట్రంలో మొత్తం 1,67,53,812 మంది హౌస్ హోల్డ్స్ ఉంటే ఆ సంఖ్య జనవరి 2025నాటికి 1,69,63,228కి పెరిగిందని వివరించారు. అలాగే రాష్ట్ర జనాభా సెప్టెంబరు 2024కు 4,90,83,312 మంది ఉంటే, జనవరి 2025కి 5,12,45,147కు చేరిందన్నారు. 24 లక్షల మంది రాష్ట్రంలోనే ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లారని.. అలాంటి వారి డేటానూ సేకరించి వారికి స్థానికంగా అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.69 కోట్ల కుటుంబాలకుగాను, 1.39 కోట్ల కుటుంబాలను జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చెందిన సామాజిక ఆస్తుల జియో ట్యాగింగ్ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోందన్నారు. 12,996 పంచాయతీల్లో 12,723 పంచాయతీల నుంచి అక్కడి సామాజిక ఆస్తుల వివరాలు వచ్చాయని, వాటికి జియో ట్యాగింగ్ చేపట్టామన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ముఖ్యమంత్రి కార్యదర్శులు రాజమౌళి, పీఎస్ ప్రద్యుమ్న, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని గ్రామాల పరిధిలో

# రిజిస్ట్రేషన్ విలువ పెంపు ఉండదు



- ఫిబ్రవరి 1 నుండి అమల్లోకి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు
- భూ కుంభకోణాలకు పాల్పడిన అధికారులపై తప్పనిసరిగా చర్యలు
- త్వరలో తల్లికి వందనంతోపాటు మిగిలిన హామీలు అమలుచేస్తాం
- ఆనాడు నైరాశ్యంలో ఉన్న ప్రజలకు ఆశాదీపంలా యువగళం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు
- ఏడు నెలల్లో 6 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని దాటేస్తాం
- మీడియాతో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయని, దీనికి సంబంధించి ఇప్పటికే సుదీర్ఘ కసరత్తు చేశామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే రాజధాని గ్రామాల్లో మాత్రం రిజిస్ట్రేషన్ విలువల్లో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రోత్ సెంటర్లుగా ఉండి, మార్కెట్ విలువ 10 రెట్లు అదనంగా ఉన్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు అక్కడి మార్కెట్ విలువల కన్నా ఎక్కువగా ఉన్నాయని ఆ ప్రాంతాల్లో విలువలు తగ్గుతాయని చెప్పారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎమ్మార్వోలను అడ్డం పెట్టుకొని పెద్ద ఎత్తున భూ అక్రమణలకు పాల్పడ్డారని, అలా పేదల భూములను అక్రమ పద్ధతుల్లో స్వాధీనం చేసుకున్న వారిని వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. నేరం రుజువైన అధికారులపైన కఠిన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని చెప్పారు. భూ వివాదాలకు సంబంధించి సమగ్రంగా అధ్యయనం చేసేందుకు 22 ఏ భూములు, 596 జీవోలతోపాటు మరో నాలుగు అంశాలపై కలెక్టర్లతో కమిటీలను నియమించనున్నట్లు చెప్పారు.

### ప్రభంజనంలా యువగళం

తమ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ నారా లోకేష్ గత ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా సరిగ్గా రెండేళ్ల క్రితం జనవరి 27న ప్రారంభించిన యువగళం పాదయాత్ర ప్రభంజనంలా సాగిందని మంత్రి అనగాని తెలిపారు. అనాటి జగన్ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిపించినప్పటికీ, పాదయాత్రను అడ్డుకునేందుకు రకరకాల కుట్రలు పన్నినప్పటికీ ప్రజాబలంతో ముందుకు సాగి ఆ ప్రభుత్వ వైఫల్యాలను యువనేత లోకేష్ ఎండగట్టారని చెప్పారు. యువగళం ప్రభావంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నాయకులతో సమన్వయం చేసుకుంటూ నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని చెప్పారు. ఇందుకు దావోస్ పర్యటనే నిదర్శనమన్నారు. గత ఐదేళ్ల జగన్ విధ్వంస పాలన కారణంగా రాష్ట్రానికి రావాలంటనే పారిశ్రామికవేత్తలు భయపడిపోయారని, అలాంటిది కూటమి ప్రభుత్వ చేస్తున్న కృషి కారణంగా రాష్ట్రానికి తిరిగి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, గత ఏడు నెలల కాలంలోనే ఆరు లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. దావోస్ పర్యటన ద్వారా సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ప్రపంచ పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను, అవకాశాలను వివరించి బ్రాండ్ ఏపీని పున:ప్రతిష్టించారని చెప్పారు. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామని, కానీ ప్రస్తుతం వస్తున్న పెట్టుబడుల ప్రవాహం చూస్తుంటే అంతకుమించి ఉపాధి కల్పన జరిగే అవకాశముందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, అటు సంక్షేమం విషయంలోనూ వెనక్కి తగ్గడం లేదన్నారు. త్వరలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం తదుపరి తమ వాటాను విడుదల చేయగానే రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని కూడా ప్రారంభిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ప్రజలే ఫస్ట్..!

- వారి అంచనాల మేరకు పనిచేయాలి: ముఖ్యమంత్రి
- పథకాల ప్రజాభిప్రాయంపై సీఎం సమీక్ష
- 10 అంశాలపై ఐవీఆర్ఎస్‌తో అభిప్రాయ సేకరణ
- పింఛన్ల పంపిణీపై 90.2 శాతం సంతృప్తి
- ధాన్యం సేకరణలో 89.92 శాతం రైతుల సంతృప్తి



అమరావతి (చైతన్య రథం): ప్రజలే ఫస్ట్ అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటున్నారు? అనే అంశంపై ఐవిఆర్ఎస్‌తోపాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా సీఎం శాఖల వారీ సమీక్ష చేశారు. ఎవరు ఏంచెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్రస్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కిందిస్థాయి సిబ్బందినుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజలనుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆ శాఖల్లో బెస్ట్ ప్రాక్టీసెస్‌వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సమయంలో కొన్ని శాఖల్లో 7 నెలల కాలంలో అనుకున్నస్థాయిలో మార్పు రాకపోవడంపై సీఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవాలని అధికారులకు సూచించారు. మొత్తం 10 అంశాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సమీక్ష నిర్వహించిన సీఎం... ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథకాల పంపిణీలో 1శాతం కూడా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సూచించారు.

### అధికారుల ప్రజెంటేషన్‌లో ఇవీ వివరాలు

పింఛన్ల పంపిణీ: ప్రతీనెలా 1న ఇంటివద్దే పింఛన్ అందుతుందా? అన్న ప్రశ్నకు 90.2 శాతం లబ్ధిదారుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. పింఛను అందించే ఉద్యోగుల ప్రవర్తనపై 87.48 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. మీరు పింఛను తీసుకుంటున్నప్పుడు అవినీతి గమనించారా? అన్న ప్రశ్నకు... 15.6 శాతంమంది అక్కడక్కడా అవినీతి జరుగుతుందని ఫిర్యాదు చేశారు.

అన్న క్యాంటీన్: అన్న క్యాంటీన్‌లో పారిశుధ్యంపై 82 శాతంమంది, ఆహారంలో నాణ్యతపై 91 శాతంమంది, సమయపాలనపై 84 శాతంమంది సంతృప్తి వ్యక్తం చేశారు.

ధాన్యం సేకరణ: ధాన్యం సేకరణ విధానంపై 89.92 శాతం రైతుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. గోనె సంచుల విషయంలో 30 శాతం అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యతకు తగ్గ ధర లభించిందని 84 శాతం అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

దేవాలయాల్లో దర్శనాలు: రాష్ట్రంలోని 7 ఆలయాల్లో దర్శనాల తీరుపై సర్వే నిర్వహించగా 70 శాతం భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతులపై 37 శాతం భక్తుల్లో అసంతృప్తి కనిపించింది. ప్రసాదంపై మాత్రం 81 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. గతకొద్ది కాలంగా తీసుకున్న చర్యలతో ఈ విషయంలో సంతృప్తి పెరిగింది.

ఎన్టీఆర్ వైద్య సేవ: ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రుల్లో అడ్మిషన్‌పై 90 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. సేవల విషయంలో 87 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యమిత్రల పనితీరుపై 87 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రులు: వైద్యులు, సిబ్బంది అందుబాటుపై 65 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతి జరుగుతుందని 37 శాతం అభిప్రాయం వ్యక్తం చేశారు.

దీపం-2: దీపం-2 పథకంలో భాగంగా సిలిండర్ అందుకున్న 48 గంటల్లో డబ్బులు తమ అకౌంట్లలో జమ అవుతున్నాయని 48 శాతం చెప్పారు. ఈ విషయంలో సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించి నిర్దేశిత సమయంలో డబ్బులు అకౌంట్లో పడేలా చూడాలని సీఎం ఆదేశించారు.

ఆర్టీసీ: ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని 88 శాతం భావిస్తున్నారు. అయితే గమ్యస్థానాలను నిర్ధేశించిన సమయానికి చేరుకునే విషయంలో 27 శాతం అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్‌స్టాండ్‌లలో మౌలిక వసతులపై 63 శాతం అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇకపోతే ఇసుక, ఎరువుల విషయంలో సంతృప్తిస్థాయి మరింత పెరగాలని సీఎం అధికారులకు సూచించారు. ఇసుక లభ్యతపై 78 శాతం, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై 79 శాతం, రవాణా ఛార్జీలపై 75 శాతం లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం మరింత మెరుగుపడాలని.. నూరు శాతం సంతృప్తి కనిపించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదిన

## ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

**- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): కర్నూలు జిల్లా హొళగుంద మండలం ముద్దటిమాగి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదారన్న వార్త తనను తీవ్ర విస్మయానికి గురి చేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సంబంధిత ఉపాధ్యాయుడిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాల్సిందిగా ఆ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించానని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత స్థానంలో ఉండే గురువులు సమాజంలో ఆదర్శంగా ఉండాలి తప్ప ఇటువంటి చర్యలు వారి గౌరవాన్ని తగ్గిస్తాయని పేర్కొన్నారు.



చైతన్యరథం

# యువ గళం

# హామీలన్నీ నెరవేరుస్తా

- పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా
- 7 నెలల పాలనలో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు
- స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు
- జగన్‌పై ఆ పార్టీ నాయకులకే నమ్మకం లేదు
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలే ప్రసక్తే లేదు
- 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు!
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం
- సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో ఆలస్యమైనా నిజం గెలుస్తుంది!
- విశాఖలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో సోమవారం జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి లోకేష్ హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 2019లో బ్లూ మీడియా పత్రిక సాక్షిలో నాపై అసత్య కథనాలతో వార్త ప్రచురించారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టారని దుష్ప్రచారం చేశారు. దానిపై నేను లీగల్ నోటీసులు ఇచ్చాను. ఆధారాలు లేకుండా వార్త ప్రచురించారని, నా పరువుకు భంగం కలిగిందని, క్షమాపణలు చెప్పాలని, పత్రికలో వివరణ ఇవ్వాలని నేను డిమాండ్ చేశాను. ఇదే విధమైన కథనం ప్రచురించిన ద వీక్ పత్రిక క్షమాపణ చెబుతూ రీజాయిండర్ కూడా ఇచ్చింది. సాక్షి పత్రిక మాత్రం పదేపదే అబద్ధాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్ళుగా న్యాయ పోరాటం చేస్తున్నాను. ఎన్నిసార్లయినా నేను కోర్టుకు వస్తా. మంత్రి హోదాలో వచ్చినా.. నేను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, నా సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నాను. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకోవడం లేదు. ప్రభుత్వంపై ఆధారపడకూడదని నా తల్లి నేర్పించారు. ఈ కేసును లాజికల్ ఎండ్‌కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

## 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు

గతంలో అమర్‌నాథ్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి? ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది. వీటిద్వారా 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. చంద్రబాబు 1997 నుంచి దావోస్‌కు వెళ్తున్నారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలర్ మిట్టల్‌తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు.. డైరెక్ట్‌గా వర్క్ లోకి వెళ్దామని వారు చెప్పారు. దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారిని అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తాం. ఇవన్నీ వైసీపీ హయాంలోనే వస్తే ఎందుకు శంకుస్థాపనలు చేయలేదు? వైఎస్ వల్లే కియా మోటార్స్ వచ్చిందని గతంలో వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ సంస్థ వస్తున్న క్రెడిట్ తీసుకునేందుకు కూడా ప్రయత్నించారు. తాను వెళ్లి స్వయంగా మాట్లాడి ఒప్పించి టీసీఎస్‌ను విశాఖకు తీసుకువస్తున్నానని మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రతి హామీ నిలబెట్టుకుంటా

నేను ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ఎంబీఏ చేశా. ప్రైవేటు రంగంలో ఉంటూ ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి వస్తాననే ఉద్దేశంతో స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేసేందుకు మొగ్గుచూపాను. తర్వాత స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ కేవలం వ్యాపార రంగానికి మాత్రమే మంచిదనే విషయం నాకు అర్థమయింది. రాజకీయాల్లో ఎంబీఏ అంటే పాదయాత్ర. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేశా. పాదయాత్రలో ప్రజలకు దగ్గరగా ఉంటూ, వారితో మమేకమవుతూ క్షేత్రస్థాయిలో సమస్యలు, ఇబ్బందులు తెలుసుకునేందుకు వీలవుతుంది. ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నాం. యువగళం పాద యాత్రలో ఇచ్చిన ఒక్కో హామీని నిలబెట్టుకుంటున్నాం. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం. యువగళం పాదయాత్ర తర్వాత నిరంతరం ప్రజల్లో ఉండాలనేది నా కోరిక. అందుకే ప్రజాదర్బార్‌లు నిర్వహిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని మంత్రి లోకేష్ వివరించారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

జగన్ రెడ్డిపై తల్లి, చెల్లికే నమ్మకం లేదు. ఇక పార్టీలో ఉన్న నాయకులకు ఏం నమ్మకం ఉంటుంది? డబ్బుల కోసం పార్టీనే అమ్మేస్తారు. అది నిజం అవుతోంది. వైసీపీలో ఒక్కొక్కరు రాజీనామా చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారులను వదిలిపెట్టేదిలేదు. దర్యాప్తు జరుగుతోంది. జరగనివ్వండి, త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని భావిస్తున్నా. కాకినాడ పోర్టును అడ్డగోలుగా, బెదిరించి లాక్కున్నారు. రూపాయికి ఆరుపైసలే ఇచ్చి విజయసాయిరెడ్డి కొట్టేశారు. దీనిపై కేసు నమోదయింది. ఈడీ కూడా విచారిస్తోంది. విశాఖలో భూకబ్జాలపైనా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ అక్రమాలపై ఒకేసారి దర్యాప్తు చేస్తే లా అండ్ ఆర్డర్ కు ఇక పోలీసులు ఉండరు. గత ఐదేళ్ల పాలనలో గాలి కూడా అమ్మేశారు. విచారణ పకడ్బందీగా చేయాల్సి ఉంది. ఒక్కొక్కటిగా చేస్తున్నాం. ఇది కక్షసాధింపు కాదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు వస్తాయి

మహారాష్ట్రలో స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్ల వారికి పెట్టుబడులు వస్తున్నాయి. స్థిరమైన ప్రభుత్వం వల్ల పారిశ్రామికవేత్తల్లో ఆత్మవిశ్వాసం నెలకొంటుంది. గతంలో దావోస్‌లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారని, టీడీపీ హయాంలో ఏపీలో పెట్టుబడులు పెట్టడమే అందుకు కారణమని సదరు వ్యక్తి చెప్పారు. అది ప్రపంచంలోనే పేరొందిన కంపెనీ. కనీసం వారి సమస్యలు పరిష్కరించేందుకు కూడా జగన్ రెడ్డి కానీ, పరిశ్రమల మంత్రి కానీ కలవలేదు. నేను మంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారి ఐటీ కంపెనీలతో సమావేశం పెట్టాను. ప్రజలు కూడా ఆలోచించాలి. గుజరాత్ లో ఐదుసార్లుగా ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల, మహారాష్ట్రలో కూడా అదే ప్రభుత్వం రావడం వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. 2014 నుంచి 2019 వరకు స్పీడ్‌గా వెళ్లాం. తర్వాత బ్రేక్ పడింది. మా హయాంలో కుదుర్చుకున్న పీపీఏలను రద్దు చేశారు. ఒక రాజధాని కాదు.. మూడు రాజధానులని గేమ్ ఆడారు. దీనివల్ల ఏపీ ప్రజలు నష్టపోయారు. ప్రజలందరూ దీనిని గమనించాలి. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, నేను అందరం.. మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం గెలవాల్సిన అవసరం ఉందని చెబుతున్నాం. జగన్ రెడ్డి మళ్లీ రాడని గ్యారంటీ ఏముందని పెట్టుబడిదారులు అడుగుతున్నారు. అమర్ రాజా బ్యాటరీని ఎంతగా ఇబ్బంది పెట్టారో మనం చూశాం. ఏపీలోనే హయ్యస్ట్ టాక్స్ పేయర్ అమర్ రాజా కంపెనీ. అలాంటి కంపెనీని జగన్ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి వేధించారు. అమర్ రాజా వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. వారు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అలాంటి వారిని కూడా ఇబ్బందిపెట్టారు. జగన్ ఉంటే ఇంకెవరైనా పెట్టుబడులు పెట్టేందుకు ఎందుకు వస్తారని మంత్రి లోకేష్ ప్రశ్నించారు.

## ఆర్కే రోజాకు దావోస్‌కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు

ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్‌ను వారి పెవిలియన్‌కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు కాగ్నిజెంట్ నుంచి మంచి వార్త వస్తుంది. ఆర్కే రోజాకు దావోస్‌కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు. జ్యూరిచ్‌లో తెలుగువారితో సమావేశమయినప్పుడు ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెడ్‌బుక్ గురించి మాట్లాడాను. దావోస్‌లో మాట్లాడలేదు. అయినా రెడ్ బుక్ గురించి వారికి ఎందుకంత భయమని మంత్రి లోకేష్ నిలదీశారు.

## టీసీఎస్ 90 రోజుల్లో వస్తుంది

విశాఖలో టీసీఎస్ సంస్థకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించాము. రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం. సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తాం. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. తాత్కాలికంగా అద్దె భవనాల్లో ప్రారంభిస్తారు. భవనాలు కట్టేందుకు 2,3 ఏళ్లు పడుతుంది. 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్స్ ఉంది. ఇప్పుడు చాలా పాజిటివ్‌గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటిని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందులో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇన్ఫోసిస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా కృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్‌లో హామీ ఇచ్చాను. గతంలో హెచ్‌సీఎల్ కు కూడా ఇదే విధంగా ఇచ్చాం. ఇప్పుడు విస్తరణ దిశగా వెళ్తున్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ లకు సహకారం అందిస్తాం. పాయకరావుపేట-తుని ఎయిర్ పోర్ట్‌పై కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడాల్సి ఉందని మంత్రి లోకేష్ తెలిపారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయవల్ల మేం మాట్లాడగలుగుతున్నాం. దేశంలో అనేక ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణ జరుగుతుంటే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. ప్రజలిచ్చిన తీర్పు వల్లే ఇది సాధ్యమైంది. 7 నెలల్లో ప్లాంట్ స్టెబిలిటీ కోసం రూ.1600 కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.11వేల కోట్ల నిధులు తీసుకువచ్చాం. ఏపీ నుంచి రూ.2,500 కోట్లు ఇస్తున్నాం. గతంలో వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు రూ.1300 కోట్లు ఇచ్చారు. ఇదంతా ఈక్విటీ రూపంలో వస్తోంది. కష్టపడి దేశానికి తిరిగి చెల్లిద్దామని కోరుతున్నాం. కేప్టివ్ మైన్స్ అర్థంలేని వాదన. కేప్టివ్ మైన్స్ లేకుండానే ఎమ్ఎన్‌డీసీతో టై అప్ అయి ఆర్సెలర్ మిట్టల్ పెట్టుబడులు పెడుతోంది కదా. కొంతమంది సీఈవోల వల్ల ఇబ్బందులు వచ్చాయి. పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది. విశాఖ ఉక్కును సెట్ చేస్తాం. లాభాల్లోకి తీసుకువస్తాం. నేను హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నప్పుడు విశాఖ స్టీల్‌నే వాడా. ఇప్పుడు అమరావతిలో కూడా విశాఖ స్టీల్‌నే వినియోగిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## విద్యార్థులను ఇబ్బంది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు

ప్రజల కోసం 3 నెలల్లో రుషికొండ భవనాలను ఓపెన్ చేస్తాం. విద్యాదీవెన విషయంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదు. డైరెక్టుగా కాలేజీల యాజమాన్యాలకే నిధులు చెల్లిస్తాం. కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉంది. లింకింగ్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. త్వరలోనే నిధులు విడుదల చేస్తాం. విద్యార్థులను ఇబ్బంది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం రూ.3వేల కోట్లు బకాయిలు పెట్టింది. తాము చెల్లిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా

నన్ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే చూడండి. చంద్రబాబు ఏ బాధ్యతలు ఇచ్చినా అహర్నిశలు కష్టపడి పనిచేస్తా. పార్టీని బలోపేతం చేస్తా. పార్టీకి చెడ్డపేరు మాత్రం తీసుకురాను. పాదయాత్ర చేశాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా. ఒక వ్యక్తి మూడుసార్లకు మించి ఒక పదవిలో ఉండకూడదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. నేను కూడా ఈ సారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదని భావిస్తున్నా. గ్రామపార్టీ నుంచి పొలిట్‌బ్యూరో వరకు పార్టీలో మార్పులు రావాలని, దీనిపై పెద్దలు నిర్ణయిస్తారని మంత్రి లోకేష్ చెప్పారు.

చైతన్యరథం



## విశాఖలో మంత్రి నారా లోకేష్

# 57వ రోజు ప్రజాదర్బార్

**- వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరణ**

**- పరిష్కారానికి కృషిచేస్తామని హామీ**





విశాఖపట్నం (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు. సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ వచ్చిన మంత్రి లోకేష్..సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 57వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన మూడేళ్ల కుమార్తెకు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స అవసరమని, ఇప్పటికే రూ.10 లక్షలు ఖర్చయ్యాయని అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కన్నురుపాలెంకు చెందిన రుత్తల ప్రభాకర్.. మంత్రి లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తమకు ఎటూ పాలుపోవడం లేదని, తమ కుమార్తెకు వైద్యసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వీఎంఆర్డీయేలో 20 సంవత్సరాలు ఎన్ఎంఆర్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేసిన తన భర్త సర్వీసులో ఉండగానే అనారోగ్యంతో మరణించారని, కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విశాఖకు చెందిన పి.ధనలక్ష్మి.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన భర్తతో పాటు సేవలందించిన వారిని వీఎంఆర్డీయే క్రమబద్ధీకరించందని, తన భర్త మరణించి 17 ఏళ్లు గడిచినప్పటికీ తనకు ఎలాంటి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తన తండ్రి సంపాదించిన భూమిని, ఇంటిని బత్తిన అప్పల్ల, బత్తిన సూరిబాబు, బత్తిన దేవి, మైనపు గణపతి, మైనపు ఈశ్వరమ్మ కలిసి కబ్జా చేశారని, విచారించి న్యాయం చేయాలని విజయనగరం జిల్లా లక్కవరపు కోట మండలం ఖాశాపేటకు చెందిన అంగటి లక్ష్మి.. మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన తల్లిదండ్రులిద్దరూ మరణించారని, వారు సంపాదించిన ఆస్తి తనకు దక్కకుండా వేధిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.

ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో రాణిస్తున్న తనకు శిక్షణ కోసం ఆర్థిక సహకారం అందించాలని విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన దొంతర గ్రీష్మ కోరారు.

గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన వృద్ధాప్య పెన్షన్‌ను పునరుద్ధరించాలని విశాఖపట్నం సీతంపేటకు చెందిన అవ్వకాంతం విజ్ఞప్తి చేశారు.

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్టీఈ యాక్ట్ రూల్ 14 అనుసరించి ఫారమ్ నెం.1ను ఈ నెల 31లోగా సమర్పించాల్సి ఉందని, అయితే ఫారమ్ నెం.1ను సమర్పించేందుకు మరికొంత గడువు ఇప్పించాలని ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్(ఏపీపీఎస్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

విశాఖ మురళీనగర్‌లో సబ్ పోస్టాఫీసు సౌకర్యం కల్పించాలని మురళీగనర్ రెసిడెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

ఆయా అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.



















### కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని

# ప్రజలకు వివరించాలి



- అందరికీ పార్టీయే సుప్రీం
- ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలి
- సభ్యత్వ నమోదులో టీడీపీ చరిత్ర సృష్టించింది
- కార్యకర్తలకు అండగా నిలవాలి
- ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నేతలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఆ ప్రాంత టీడీపీ నేతలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సూచించారు. విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నాయకులతో మంత్రి లోకేష్ సోమవారం సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు సంస్థాగత అంశాలపై దాదాపు రెండున్నర గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై నేతలు దృష్టి సారించాలని చెప్పారు. కోటికి పైగా సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించింది. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా నిలవాలి. ఎవరికైనా పార్టీ యే సుప్రీం. పార్టీ వల్లే ఈ స్థాయిలో ఉన్నామని నాయకులు గుర్తుంచుకోవాలి. పార్టీ వల్లే నేను యువగళం పాదయాత్ర చేయగలిగా. ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరిస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అధికారంలో ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసి ఉండాలి. ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నేతలకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు. రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలు 7 నెలల్లోనే పరిష్కరించాం. అనేక ఐటీ కంపెనీలు, పరిశ్రమలు తీసుకొస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటు విశాఖ ఎంపీ శ్రీభరత్, ఉతరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





# యువగళం పాదయాత్ర.. చెదరని జ్ఞాపకం

### నాటి కన్నీటి గాథలు, ఇచ్చిన హామీలు అన్నీ గుర్తున్నాయ్ - ఎక్స్‌లో మంత్రి లోకేష్ స్పందన

అమరావతి (చైతన్యరథం): యువగళం పాద యాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అరుదైన జ్ఞాపకమని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించి సోమవారానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎక్స్‌లో మంత్రి లోకేష్ స్పందించారు. నియంతృ త్వాన్ని, నిర్బంధాలను దాటుకొని రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ. మేర సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై సోమవారానికి రెండేళ్లు. నాటి పాలకులు పాదయాత్ర ఆపడా నికి చెయ్యని ప్రయత్నం లేదు. మైక్ వెహికల్ సీజ్ చెయ్యడం దగ్గర నుండి వాలంటీర్లను అరెస్టు చేయడం వరకూ అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారు. నాటి పాలకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ నన్ను మరింత దృఢంగా మార్చింది. పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూసాను, ఆ రోజు చూసిన కన్నీటి గాథలు నేటికీ నాకు గుర్తున్నాయి. ఇచ్చిన ప్రతి హామీ గుర్తుంది. ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. హామీలు అన్నింటినీ క్రమ పద్ధతిలో అమలు చేస్తున్నాం. యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా–పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికీ, నన్ను ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అంటూ మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

# లోకేష్ యువగళానికి రెండేళ్లు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు
- కేక్ కట్ చేసిన నాయకులు,అభిమానులు
- విజయంలో యువనేత కృషిపై ప్రశంసలు







మంగళగిరి (చైతన్యరథం): యువనేత, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికీ రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాయకులు కేక్ కట్ చేశారు. మంగళగిరి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాటా ్లడుతూ సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడిందన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం వరదరాజ స్వామి దేవస్థానం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర విశాఖపట్నంలోని అగనంపూడిలో ముగి సిందని పేర్కొన్నారు. 3,132 కిలో మీటర్లు, 226 రోజులు ఈ పాదయాత్ర సాగిందని, నాటి వైసీపీ పాలకులు యువగళం పాదయాత్రను అడ్డుకునేం దుకు టీడీపీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టినా, రాళ్లు విసిరినా, దాడులు చేసి నా అదరక..బెదరక యువగళం పాదయాత్రను లోకేష్ ముందుండి నడిపిం చారని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తెచ్చి కూటమి ఘన విజ యంలోనూ కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. పాదయాత్రలో ప్రజలు విన్నవించు కున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూ యువత భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా పాటుప డుతున్నారని కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిలా ప్రతి క్షణం పేదలు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు ఏఐ టెక్నాలజీకి దేశంలో ఏపీని కేంద్రంగా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, రాంగోపాల్‌రెడ్డి, ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి, గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, యువగళం టీం సభ్యులు కాసరనేని జశ్వంత్, నారాయణస్వామి, రామారావు, రమణారెడ్డి, అనిల్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, పాతర్ల రమే ష్, పరుచూరి కృష్ణ, ఆహ్వాన కమిటీ చైర్మన్ హాజీ హసన్‌బాషా, టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ రమణ, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలోని శ్రీవైభవ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్

## - పెద్దఎత్తున తరలివచ్చిన స్థానికులు, కూటమి ప్రజాప్రతినిధులు

## - విశాఖ ఉక్కును కాపాడినందుకు ధన్యవాదాలు సార్ అంటూ ప్లకార్డుల ప్రదర్శన



విశాఖపట్నం (చైతన్యరథం): గాజువాక నియోజకవర్గం వీపీయల్ గ్రీన్ సిటీ కాలనీలోని శ్రీలక్ష్మి ఆండాళ్ సమేత శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక ప్రజానీకం, కూటమి ప్రజానిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ శ్రీభరత్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి నారా లోకేష్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్థానికుల నుంచి మంత్రి లోకేష్ వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. విశాఖ ఉక్కును కాపాడినందుకు ధన్యవాదాలు సార్ అంటూ ఈ సందర్భంగా విశాఖ వాసులు ప్లకార్డులు ప్రదర్శించారు.



















# జూలై నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

- పోలవరం ఎడమ కాలువ పెండింగ్ పనులకు టెండర్లు పూర్తి
- గత ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్రకు తీరని నష్టం
- ఎడమ కాలువ సామర్థ్యాన్ని 8,122 క్యూసెక్కులకు తగ్గించిన గత పాలకులు
- కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రకు న్యాయం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌కు నిధుల కేటాయింపు
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది జూలై నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులు చేపట్టాలని కాంట్రాక్ట్ ఏజెన్సీలు, అధికారులను ఆదేశించామని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై ఆయా శాఖాధికారులతో విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.1050 కోట్లతో ఇప్పటికే టెండర్లు ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది జూలై నాటికి ఎడమ కాలువ పనులు పూర్తిచేసి, ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకెళ్ళాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాన్ని నెరవేర్చుతామన్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రజల తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఎడమ కాలువ పనులను పక్కనపెట్టడంతో పాటు కనీసం ఒక్క తట్ట మట్టి కూడా తవ్వలేదని, నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా అందించలేదని విమర్శించారు. ఇదంతా ఒకెత్తు అయితే ఎడమ కాలువ పనులు చేపట్టకపోగా, పనులను ప్రీక్లోజర్ చేసి ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేశారని దుయ్యబట్టారు. అంతేకాకుండా పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుండి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు గత ప్రభుత్వం గండికొట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు తప్పుబట్టారు.

### ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం

ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారం రోజుల్లోనే మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్ట్‌ను, రెండో ప్రాధాన్యతగా పోలవరం ఎడమ కాలువ పనులను పరిశీలించారని మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. గత ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సైతం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.1600 కోట్లను కేటాయించడం హర్షణీయమన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు తాగు, సాగు నీరందించి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరవ డయాఫ్రం వాల్ విధ్వంసమైందని విమర్శించారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ పున:నిర్మాణం చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో సమయం వృథా కాకుండా డయాఫ్రం వాల్ నిర్మాణం ఓ దశకు రాగానే సమాంతరంగా ఈసీఆర్ఎఫ్ నిర్మాణం కూడా మొదలుపెడతామని తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రాజెక్టు పనులు ఎప్పటికప్పుడు ప్రతి రోజూ ఎంతమేర జరిగాయని తెలుసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకునేలా వెబ్‌సైట్ రూపొందిస్తున్నామని, ఎప్పటికప్పుడు పనుల వివరాలు వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తామని వివరించారు.

ఉత్తరాంధ్ర, రాయలసీమలను సస్యశ్యామలం చేయాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా రోజువారీ సమీక్షలు నిర్వహించి పనులను వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్‌లను పూర్తి చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్, అధికారులు, ప్రాజెక్ట్ సీఈలు, ఎస్ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు రెండేళ్లు

**లోకేష్‌కు మంత్రి అచ్చెన్నాయుడు అభినందన**



అమరావతి (చైతన్యరథం): యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో లోకేష్‌కు అభినందనలు తెలిపారు. కుప్పంలో సరిగ్గా రెండేళ్ల క్రితం 2023 జనవరి 27న ప్రారంభమైంది. కుప్పం నుంచి శ్రీకాకుళం వరకు సాగిన ఈ పాదయాత్రలో ప్రతిఒక్కరినీ కలుస్తూ, కష్ట సుఖాలను తెలుసుకుంటూ, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రశ్నిస్తూ చైతన్యం చేశారని ప్రశంసించారు. గత ఎన్నికలలో టీడీపీని అత్యంత భారీ మెజారిటీతో గెలిపిం చటంలో పాదయాత్ర కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

# రాష్ట్ర రాజకీయాన్ని మార్చేసిన యువగళం

**అడ్డంకులను అధిగమించి యువనేత లోకేష్ పాదయాత్ర : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ యువనేత నారా లోకేష్ రెండేళ్ల క్రితం జనవరి 27వ తేదీన ప్రారంభించిన యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని సమూలంగా మార్చేశారని రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలై, దానిని అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం నుంచి, నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో లోకేష్ రాష్ట్రమంతటా పాదయాత్ర సాగించారన్నారు. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారన్నారు. 40 సంవత్సరాల చిన్న వయసులోనే పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన నేతగా లోకేష్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/ మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల కష్టాలు వింటూ, వారి కన్నీళ్లు తుడుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు



చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరే మంచి ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరిస్తున్నారన్నారు. ఐదేళ్ల తరువాత కూడా తిరిగి కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి మండిపల్లి ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజాచైతన్యానికి నాంది యువగళం

***విశాఖపట్నంలో రెండేళ్ల వేడుకలు - టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్***

విశాఖపట్నం (చైతన్యరథం): యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా విశాఖపట్నం టీడీపీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 60 కిలోల భారీ కేకు కట్ చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికింది..పాదయాత్ర మొత్తం 97 నియోజకవర్గాల్లో కొనసాగగా 90 నియోజక వర్గాల్లో టీడీపీ అఖండ మెజారిటీ సాధించిందన్నారు. యువత, మహిళలు, రైతులు, మైనారిటీల సమస్యలు, ఆశయాలు ప్రతిబింబించాయని పేర్కొన్నారు. అనేక అడ్డంకులు ఎదుర్కొంటూ నారా లోకేష్ ఉక్కు సంకల్పంతో ముందుకు సాగారని, రాయలసీమ రాతను మార్చిన ఈ పాదయాత్ర టీడీపీ విజయానికి కీలకంగా నిలిచిందన్నారు. తాను ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజాప్రభుత్వం పని చేస్తోందని నేతలు స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర టీడీపీ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేక స్థానాన్ని సం పాదించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ, ఘనబాబు, గండి బాబ్జి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, రాష్ట్ర కార్యదర్శి పట్టాభి, పీల శ్రీనివాస్, కోరాడ రాజబాబు పాల్గొన్నారు.





# ప్రజావేదికకు ఫిర్యాదుల వెల్లువ

**మోసాలు, భూకబ్జాలపై బాధితుల గోడు**


**న్యాయం చేయాలని నాయకులకు వినతులు**

**అర్జీలు స్వీకరించిన రామ్మోహన్‌నాయుడు, నేతలు**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో అక్రమాలు, మోసాలు, భూ కబ్జాలపై ఫిర్యాదు చేసేందుకు అర్జీదారులు పెద్దఎత్తున తరలివచ్చారు. వారి నుంచి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి, గౌడ కార్పొరేష న్ ఛైర్మన్ గురుమూర్తి అర్జీలు స్వీకరించారు.

– తమ భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం రావులచెరువు గ్రామానికి చెందిన కె.చంద్రశేఖర్ ఫిర్యాదు చేశాడు. సర్వే చేసి అప్పగిం చాలని ఎన్నిసార్లు అర్జీలు అధికారులకు పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. తమ భూమిని సర్వే చేసి తమకు



అప్పగించాలని వేడుకున్నారు.

– కలెక్టర్ ఉత్తర్వులను మార్చేసి అక్రమ పద్ధతిలో మైన్ లీజు పొంది రూ.1690 కోట్లు కృష్ణసాయి గ్రానైట్స్ వారు కొట్టేశారని.. దీనిపై విచారణ జరిపితే భారీ అవినీతి బయటకు వస్తుందని ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలానికి చెందిన రంగారావు ఫిర్యాదు చేశారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. పర్యావరణ అనుమతులకు మించి నిబంధనలు ఉల్లంఘించి చీమకుర్తి ప్రాంతంలో అధిక పరిమాణంలో తవ్వకాలు జరుపుతున్నా అధికారులు తప్పుడు నివేదికలతో అక్రమాలను కప్పెడుతున్నారని, వాటిపై కూడా విచారణ జరిపించాలని కోరారు.

– 2014–2019 నరేగా పెండింగ్ బిల్లులు దాదాపు 4,23,014 వర్కులకు ఆమో దింపబడిన రూ.132.8 కోట్లు క్లోస్డ్ మోడ్‌లో ఉండటం వల్ల పేమెంట్ జరపలేకపోతు న్నారని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం తో మాట్లాడి ఓపెన్ చేయించాలని, గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పేమెంట్స్ అప్లోడ్ చేయడానికి కిందిస్థాయి అధికారులు విముఖత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఏసీబీ కేసు లపై క్లారిటీ ఇప్పించి నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరారు.

– నల్లె నాగార్జున అనే వ్యక్తి ఆయుస్మాన్ భారత్ కార్డుల వర్క్ ఇప్పిస్తానని తన వద్ద రూ.కోటి తీసుకుని మోసం చేశాడని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన హుసన్‌బాషా ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకు తన డబ్బులు వచ్చేలా చూడాలని వేడుకున్నాడు.

– తమ పిల్లలకు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రత్నబాబు, కృష్ణచైతన్య, రాజేష్ అనే వ్యక్తులు రూ.6,40,000 తీసుకుని తమను మోసం చేశారని గుంటూరుకు చెందిన మండెపూడి కోటయ్య ఫిర్యాదు చేశాడు. వారిపై చర్యలు తీసుకుని డబ్బు ఇప్పించాలని వినతిపత్రం అందజేశాడు.

– గత ప్రభుత్వంలో 72,306 జతల యూనిఫాం దుస్తులను స్కూల్ పిల్లలకు కుట్టి ఇచ్చిన తమకు డబ్బులు ఇవ్వకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని కడప జిల్లాకు చెంది న హుసెన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన రూ.19,34,208లను విడుదల చేసి సహకరించాలని కోరారు.

– చంద్రన్న బీమాలో బీమా మిత్రలుగా పనిచేస్తున్న 1800 మందిని గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని.. తమను తిరిగి విధుల్లోకి తీసుకుని ఉపాధి అవకాశం కల్పించాలని పలువురు బీమా మిత్రలు అర్జీ ఇచ్చారు.

– కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతేకూడ్లురు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పలువురు గ్రామస్తులు విన్నవించారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఈ తాగునీటి సమస్యను పరిష్కరించడానికి సమ్మర్ స్టోరేజ్‌ను ప్రతిపాదిస్తే.. గత వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా గాలికొదిలేసిందని తెలిపారు. దయచేసి పనులను పూర్తి చేసి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

– గుడారాలు వేసుకుని బతుకుతున్న తమకు నిలువు నీడలేదని..ప్రభుత్వం ఇల్లు కట్టించి ఆదుకోవాలని గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు ఎస్టీ కాలనీ కి చెందిన పేదలు అర్జీ ఇచ్చారు.

– తమ ఇంట్లో 15 సవర్ల బంగారం దొంగలు



ఎత్తుకెళ్లారని, పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే కేసు తీసుకోవడం లేదని ప్రకాశం జిల్లా దర్శికి చెందిన ఎస్.చిన్న రమణయ్య ఫిర్యాదు చేశాడు.

– తాము గతంలో కొన్న భూమిని కబ్జాదారులు ఆక్రమించుకునేందుకు యత్నిస్తు న్నారని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన పేరెడ్డి నాగిరెడ్డి ఫిర్యాదు చేశాడు. తమ భూమిని కబ్జా కాకుండా చూడాలని కేంద్రమంత్రికి విన్నవించారు.















# చంద్రబాబు, లోకేష్ కృషితో పెట్టుబడులు

- దావోస్ పర్యటనలో మంచి ఫలితాలు
- జగన్‌రెడ్డి బిల్డప్ ఏపీగా మార్చారు
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం సంతోషకరమని వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంచనాలకు మించి పెట్టుబడులతో తిరిగి రావడం చాలా శుభపరిణామమని పేర్కొన్నారు. ఆరు నెలల పాలన చూసి పారిశ్రామిక పెట్టుబడుల విషయంలో మా వినూత్న ఆలోచనలు, సులభతర విధానాలు ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, సింగిల్ ఎండో విధానంలో అనుమతులు ప్రపంచ పారిశ్రామిక వేత్తలను రాష్ట్రం వైపు ఆకర్షితులయ్యేలా చేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఎముకలు కొరికే -60 డిగ్రీల చలిని సైతం లెక్క చేయకుండా రాష్ట్రంలో పారి శ్రామిక విప్లవం తేవడానికి దావోస్ నడివీధుల్లో చంద్రబాబు, లోకేష్ పడిన శ్రమ మంచి ఫలితాలు అందిస్తుందని ప్రశంసించారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలతో పాటు అనేకమంది పారిశ్రామిక వేత్తలు చంద్రబాబు దూరదృష్టిని మెచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి స్పష్టమైన హామీలు ఇచ్చారు. 7,93,967 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి అంగీకా రం తెలిపారు. పర్యాటక రంగంలో మరో రూ.6,178 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ పెట్టుబడుల వల్ల ప్రత్యక్షంగా 4,51,906 మందికి, పరోక్షంగా ఎంతో మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని చెప్పారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో మూడుసార్లు పెట్టుబడుల సదస్సులను నిర్వహించి దావోస్, దక్షిణకొరియా వంటి దేశాలలో పర్యటించి అన్ని రంగాలలో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏప్‌గా తీర్చిదిద్దితే 2019లో జగన్ రెడ్డి బిల్డప్ ఏపీగా మార్చారని.. తిరిగి సన్‌రైజ్ ఏపీగా చంద్రబాబు మారుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చి వాటి కార్యకలాపాలను ప్రారంభించాయి. ఇది ముఖ్యమంత్రి మానసపుత్రిక విజన్ 2047 విజయాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.

## చంద్రబాబు విజన్‌కు నిదర్శనం: అజీజ్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దా వోస్‌లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిచ్చిం దని ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు చంద్రబాబు విజన్‌ను మెచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం విజన్ 2047 విజయాన్ని సూచిస్తుందన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల ను కమీషన్ల కోసం కక్కుర్తిపడి జగన్‌రెడ్డి తరిమేశాడు. బ్రాండ్ ఏపీగా ఉన్న మన రాష్ట్రా న్ని బిల్డప్ ఏపీగా జగన్‌రెడ్డి మారిస్తే..తిరిగి సన్‌రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారని ప్రశంసించారు.

# మూడున్నరేళ్లలో వంతెనలు పూర్తి చేస్తాం

- పెదపలకలూరు ఎల్సీ నెంబర్ 6కు గ్రీన్ సిగ్నల్
- నిర్మాణానికి రూ.41 కోట్ల నిధులు మంజూరు
- పక్కా ప్రణాళికతో గుంటూరు నగరాభివృద్ధి
- కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు(చైతన్యరథం): ఏడాదిలోపు వంతెనల మంజూరు, రెండున్నర ఏళ్లలో నిర్మాణాల ఎగ్జిక్యూషన్, మూడున్నర ఏళ్ల లోపు నిర్మాణాలు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో పనిచేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పెదపలకలూరు ఎల్సీ నెంబర్- 6కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంద ర్భంగా ఢిల్లీలో తన కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి ఒక స్పష్టమైన ప్రణాళికలు రచించామన్నారు. గుంటూరు జిల్లా వాసుల మూడు దశాబ్దాల కలగా ఉన్న శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణంతో పాటు ఔటర్ రింగ్ రోడ్ ఆర్‌ఓబీ నిర్మాణానికి సైతం కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించుకోగలిగామని తెలిపారు. ఇదేక్రమంలో గుంటూరు నల్లపాడు సెక్షన్‌లోని పెదపలకలూరు (పుల్లడిగుంట - పేరేచర్ల రోడ్డు) ఎల్‌సీ నెంబర్ 6ను రైల్వేశాఖ ద్వారా మంజూరు చేయించుకున్నామని, ఈ నిర్మాణానికి రూ.41 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. ఇప్పటిదాకా మంజూరైన ఈ మూడు ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి ఉండదని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మాణాలు జరుగుతాయని చెప్పారు. సత్తెనపల్లి, నరసరావుపేట మీదుగా మాచర్ల, హైద రాబాద్ వెళ్లే వారికి ఉపయోగపడతాయి. వ్యవసాయోత్పత్తులకు, రైతాంగానికి, పలు ప్రాంతాల ప్రజల రాకపోకలకు ఈ ఆర్‌ఓబీ నిర్మాణం కచ్చితంగా ఉపయోగపడుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పర్యాటక రంగంలో భారీగా పెట్టుబడులు

- రూ.1,217 కోట్లతో 8 పర్యాటక ప్రాజెక్టులు
- విశాఖ ప్రాంతీయ సదస్సులో కుదిరిన ఎంవోయూలు
- తద్వారా 2,567 ఉద్యోగాల కల్పన
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- అరకు చలి ఫెస్టివల్ బ్రోచర్ విడుదల





విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్టణంలో జరిగిన ప్రాంతీయ పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు వేదికగా రూ.1,217 కోట్ల విలువైన 8 పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి ఎంవోయూలు కుదిరాయి. సోమవారం విశాఖపట్టణం బీచ్‌రోడ్ లోని నోవాటెల్ హెూటల్లో జరిగిన రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు 150 మందికి పైగా ఇన్వెస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విశాఖపట్టణం, తిరుపతి, అమరావతి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఆతిథ్య రంగంలో 825 రూమ్‌లు ఏర్పాటుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారు. తద్వారా టూరిజం రంగంలో 2,567 ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ఐదేళ్లలో రాష్ట్రంలో 50,000 రూమ్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన ధ్యేయంగా కొనసాగిన విశాఖ ప్రాంతీయ పర్యాటక సదస్సు విజయవంతం కావడంపై మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఎంవోయూ చేసుకున్న 8 పర్యాటక ప్రాజెక్టులు కీలకమైనవిగా తెలిపారు. ప్రధానంగా అట్మోస్ఫియర్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ.. 500 రూమ్‌లను విశాఖపట్టణం, తిరుపతి, అమరావతిలో కట్టేందుకు సుముఖత వ్యక్తం చేసిందన్నారు. వైజాగ్‌లో 75 రూమ్‌లు కట్టేందుకు సునీయశ్రీ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిద్ధంగా ఉందన్నారు. వైజాగ్ పోర్టులో లగ్జరీ క్రూయిజ్ ప్రారంభించేందుకు డాల్ఫిన్ ఓషియన్ క్రూయిజ్ సంస్థ, అల్లూరి సీతారామరాజు జిల్లాలో మైస్ సెంటర్ అండ్ డెస్టినేషన్ వెడ్డింగ్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు రిప్పిల్స్ అండ్ కంపెనీ ముందుకొచ్చాయన్నారు. ఎవరెస్ట్ ఎంటర్‌ప్రైజెస్, బ్లూబే ఇన్ ఫ్రా ప్రాజెక్టు ప్రతినిధులు 100 రూమ్‌లతో వైజాగ్‌లో లగ్జరీ రిసార్ట్‌లను కట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. రాయల్ ఫామ్స్ బీచ్ రిసార్ట్స్, హెూటల్ ఎస్ పార్క్.. బాపట్ల జిల్లాలో 100 రూమ్‌లను నిర్మించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు.

### రాయితీలకు సిద్ధం

గతంలో టీడీపీ హయాంలో మాదిరిగా రాత్రి వేళల్లో మరికొంత సమయం వరకు హెూటళ్లను నడిపేందుకు అవకాశం కల్పించాలని హెూటల్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారని మంత్రి తెలిపారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. కొత్త పర్యాటక పాలసీ ద్వారా జీఎస్టీ, పవర్ ఛార్జీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఛార్జీల విషయంలో పరిశ్రమ రంగానికిచ్చే రాయితీలు పర్యాటక రంగానికి ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

అడ్డంకులను అధిగమించి పెట్టుబడిదారులకు సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్పష్టమైన ప్రతిపాదనలతో ప్రాజెక్టులను తీసుకురావాలని, ఆచరణ సాధ్యం అనుకుంటే తక్షణమే అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. వేగవంతంగా పనిచేసే అధికారులు పర్యాటక శాఖలో ఉన్నారని, సింగిల్ విండో ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ఆచరణ సాధ్యం కాకుంటే వెంటనే చెప్పేస్తామన్నారు. స్టార్ హెూటళ్లలో రూ.66 లక్షలుగా ఉన్న లిక్కర్ బార్ లైసెన్స్ భారంగా ఉందని, దాన్ని రూ.20 లక్షలకు తగ్గించాలని కోరామన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

పర్యాటక రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలన్న దశాబ్దాల కోరికను పర్యాటకంపై మక్కువ ఉన్న సీఎం చంద్రబాబునాయుడు, పర్యాటకంతో పాటు పర్యావరణం బాగుండాలని కోరుకునే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నెరవేర్చారని అది పర్యాటకాభివృద్ధికి నాందిగా, మార్పుకు తొలిమెట్టుగా భావించాలన్నారు. పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి ఇస్తున్నామన్నారు. ఇటీవలే నూతన పర్యాటక పాలసీ 2025-29 తీసుకువచ్చామని గుర్తుచేశారు.

గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాల వల్ల పర్యాటక రంగం అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి ఆదాయం వచ్చే హెూటళ్లను కూలగొట్టి సొంత అవసరాల కోసం రాజప్రాసాదాల్లాంటి విలాసవంతమైన భవంతులు నిర్మించడం దారుణం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా సీఎం సలహా మేరకు ప్రజల భాగస్వామ్యంతో పర్యాటకాభివృద్ధికి చేపడుతున్నామన్నారు.

### విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్

విశాలమైన సముద్రతీరం ఉన్న ఏపీలో క్రూయిజ్ టూరిజంను అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నామన్నారు. గతంలో ఈ తరహా ఒక కార్యక్రమం చేపడితే పాండిచ్చేరి ప్రభుత్వంతో వచ్చిన సమస్య వల్ల ఆగిందని గుర్తుచేశారు. ఈ విషయమై ఇటీవల సౌత్ ఇండియా టూరిజం మినిస్టర్స్ సదస్సులో.. పాండిచ్చేరి ప్రభుత్వం, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో మాట్లాడగా సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారన్నారు. త్వరలోనే విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటు కానుందన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, టూరిజంకు రియల్ హబ్‌గా విశాఖపట్టణం నిలుస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. స్థానికంగా అడ్వెంచర్, ఎకో, వెల్‌నెస్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు.

కార్యక్రమానికి ముందు ఇటీవల పర్యాటక సెక్రటరీగా నియమితులైన అజయ్ జైన్.. మంత్రి కందుల దుర్గేష్‌ను నోవాటెల్ హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఈ నెల 31 నుండి ఫిబ్రవరి 2 వరకు జరిగే అరకు చలి ఫెస్టివల్‌కు సంబంధించిన బ్రోచర్ ను మంత్రి దుర్గేష్ విడుదల చేశారు.

కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి జిల్లా మాడుగుల, విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, లోకం నాగమాధవి, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంద్రప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీరందేలా చూడాలి

- నీటి సంఘాల పదవులు పెద్ద బాధ్యత
- రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా సంఘాలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రాజెక్టుల్లో నీటిని తోడేసి, ఇసుక అమ్ముకున్నచరిత్ర జగన్ రెడ్డిది
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





అద్దంకి (చైతన్యరథం): రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చివరి ఎకరం వరకూ సాగునీరు అందేలా నీటి సంఘాల సభ్యులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల పదవులు అనేవి అలంకారం కాదని, పెద్ద బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హితవు పలికారు. సాగునీటి సంఘాల సభ్యులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే.... చివరి ఆయకట్టు వరకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా సాగునీరు అందుతుందని తెలిపారు. అందరూ కలిసి పని చేసి... ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని మంత్రి హితవు పలికారు. సాగునీటి సమస్యలతో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి మరోసారి స్పష్టం చేశారు.

**గుండ్లకమ్మను నిర్వీర్యం చేసి... ఇసుక దోచేసి....**

గడిచిన ఐదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడమే కాకుండా... గేట్లు విరగొట్టి... ఇసుక దోపిడీకి పాల్పడిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక రాష్ట్రంలోనూ విరిగిన ప్రాజెక్టుల గేట్లను యుద్ధ ప్రాతిపదికన బిగించి రైతుల సాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేసిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని సాగునీటి సంఘాల సభ్యులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వ్యవసాయ సీజన్ మొదలయ్యే సరికి జంగిల్ క్లియరెన్స్‌తో పాటు కాలువల మరమత్తులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. అదే విధంగా వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని సాగునీటి సమస్యలపై ఫొటోలు తీసి అవి పరిష్కారమయ్యే విధంగా జల వనరుల శాఖ అధికారులను అప్రమత్తం చేయాలని సంఘాల సభ్యులకు మంత్రి గొట్టిపాటి సూచించారు. జలవనరుల శాఖ అధికారులతో పాటు సాగునీటి సంఘం సభ్యులూ సాంకేతికను వినియోగించుకోవాలన్నారు.

# యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- కనిగిరి ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో ఆర్ఈ ప్లాంట్
- వైసీపీ అరాచక పాలన అంతానికి యువగళం పాదయాత్రతో తొలి అడుగు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



కనిగిరి (చైతన్యరథం): యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా కనిగరి నియోజకవర్గంలోని మండల కేంద్రం పీసీ పల్లిలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో “పల్లె పండుగ” కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక శాసనసభ్యుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి మంత్రి డోలా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ సిమెంట్ రోడ్ల కోసం దశాబ్దాలుగా ప్రజల ఎదురుచూపులను తమ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే నెరవేర్చామన్నారు. ఇందుకోసం స్థానిక ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం కంచర్లవారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్‌ను మంత్రి, ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేసారు. భోజనం నాణ్యతపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కచ్చితంగా మెనూ పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాంగణంలో పీఎం– శ్రీ పథకం కింద రూ.64.70 లక్షల విలువైన అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఆట మైదానంలో పనుల కోసం రూ.5 లక్షలను కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీని సందర్శించారు. పీఎం– ఉష పథకం కింద నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ నిర్మాణానికి, ప్రస్తుత భవనాలకు మరమ్మతులు, పరికరాలు, మౌలిక సదుపాయాలకు సుమారు రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, 7 నెలల కూటమి పాలనలో 6 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కనిగిరి నియోజకవర్గంలో 4 వేల ఎకరాల్లో రెన్యూబుల్ ఎనర్జీ (ఆర్ఈ) ప్లాంట్, ప్రకాశం జిల్లాలో 6 వేల ఎకరాల్లో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కనిగిరి ప్రాంతంలో ఐఐటి ఏర్పాటు పైనా ప్రభుత్వము శుభవార్త చెప్పే అవకాశం ఉందన్నారు. యువగళం పాదయాత్రతో లోకేష్ నాటి వైసీపీ అరాచక పాలనపై పోరాటం చేశారని, ప్రజల కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసారని అన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనకు యువగళం పాదయాత్ర తొలి అడుగుగా అభివర్ణించారు. లోకేష్ విలువైన సేవలు ఈ రాష్టానికి ఎంతో అవసరమని మంత్రి డోలా అన్నారు.



# 2 నెలల్లో యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శికి మంత్రి సవిత ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్ సత్యనారాయణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు పథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో విలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో భాగంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.

# సులభతర వాణిజ్యంలో ఏపీ ప్రథమం

- సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాలి
- పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలి
- నోడల్ అధికారులను నియమించాలి
- అధికారులకు సీఎస్ విజయానంద్ ఆదేశం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై సమీక్ష

అమరావతి(చైతన్యరథం): సులభతర వాణిజ్యం విషయంలో రాష్ట్రం గత పదేళ్లలో ఎక్కువ పర్యాయాలు దేశంలో మొదటిస్థానంలో నిలవడం జరిగిందని, ఆ స్థానాన్ని నిలబె ట్టుకునేందుకు సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (జుశీణదీ ఇండెక్స్ అనేది ప్రపంచ బ్యాంక్ గ్రూప్ స్థాపిం చిన ర్యాంకింగ్ వ్యవస్థగా పేర్కొంటూ.. వ్యాపారాలకు మెరుగైన, సాధారణంగా సరళ మైన, నిబంధనలు అందుబాటులో ఉంటే సులభతర వాణిజ్యానికి అవకాశం ఉంటుం దని తెలిపారు. 2024లో పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (ఞూ××ు) నేతృత్వంలోని వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (దీ=ూ్రా) 2024 ద్వారా వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచడంపై భారతదేశం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. సులభతర వాణిజ్య విధానంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టు బడులు ఆకర్షించేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆ దిశగా ఆయా శాఖలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలో ప్రత్యేక దృష్టి సారించి ఏపీని మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈజ్ ఆప్ డూయింగ్ బిజినెస్ అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి ఏపీకి ఉన్న మొదటిస్థానాన్ని నిలబెట్టుకు నేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్న నేపథ్యంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ 2024కు సంబంధించి ఫిబ్రవరి 15 తుది గడువుగా పెట్టిందని, 10వ తేదీలోగా సంబంధిత శాఖలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించిన కంప్లయెన్స్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ 2024కు 28 శాఖలకు చెందిన 58 అంశాల్లో 435 రిఫార్మ్స్‌కు చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇప్పటికే చాలావరకూ రిఫార్మ్స్ కంప్లయన్స్ చేశారని మిగ తా వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా శాఖలకు సూచించారు. ఫిబ్రవరి 15 తుది గడువుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందున ఈ అంశానికి సంబంధించి పలు అంశాలపై సంబంధిత శాఖలు తీసుకోవాల్సిన చర్యలను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ అభిషిక్త్ కిషోర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ హరినారాయణ, న్యాయశాఖ అదనపు కార్యదర్శి వి.సునీత పాల్గొన్నారు. అదే విధంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అర్జా సిసోడియా, అనంతరాము, వాణీప్రసాద్, ముఖ్యకార్యదర్శులు ఎస్.సురేశ్‌కుమార్, శశిభూషణ్‌కుమార్ తదితర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# పర్యాటకాభివృద్ధికి సడలింపులు అవసరం

- వనరుల వినియోగంతో ఏపీకి మంచిపేరు
- టూరిజం స్పాట్లలో గోవా కన్నా విశాఖే బెటర్
- సకాలంలో అనుమతులు జారీ చేయాలి
- రీజనల్ ఇన్వెస్టర్స్ సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం(చైతన్యరథం): రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కొన్ని నిబంధనలు సడ లించాల్సిన అవసరముందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖలో సోమవారం జరిగిన రీజినల్ టూరిజం ఇన్వెస్టర్స్ సదస్సు వేదికగా అధికారులతో పాటు నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. సదస్సులో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వనరులు సరిగా వాడుకుంటే పర్యాటకంగా ఏపీకి మంచిపేరు వస్తుందని సూచించారు. పర్యాటకశాఖలో పెట్టుబడులు పెట్టే వారికి ఆటంకాలు లేకుం డా చూడాలని తెలిపారు. రాష్ట్రంలో విశాఖపట్టణం చాలా కీల కమైన ప్రదేశమని చెప్పిన ఆయన ఇక్కడ అనేక టూరిజం స్పాట్లు ఉన్నాయన్నారు. గోవా కన్నా విశాఖనే బెటర్ అని భావిస్తున్నామన్నారు. లంబసింగిలో కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన గెస్ట్‌హౌస్‌ను గత ఐదేళ్లు పూర్తి చేయలేదన్నారు. లమ్మసింగి లాంటి ప్రాంతాల్లో వసతి సౌకర్యం కల్పిం చాలని పర్యాటక మంత్రి దుర్గేష్‌ను కోరారు. జర్మనీ మాదిరిగా విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు చిన్న చిన్న హట్స్ వేయాలని కోరారు. 1(17) చట్ట ప్రకారం ట్రైబల్ ఏరియాలో గిరిజనులు పెట్టుబడులు పెట్టాలంటే పెట్టలేరని తెలిపారు. సడలింపులు ఇస్తే పెట్టుబడి దారులు ముందుకు వస్తారన్నారు. చట్టంలో మార్పులు అవసరమను కుంటే దానిపై అధ్యయనం చేయాలన్నారు. యారాడ సమీపంలో అద్భుతమైన బీచ్‌ను అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉందని పేర్కొంటూ అక్కడ రిసార్ట్స్‌లు కట్టాలని సూచించారు. ఇన్వెస్టర్లకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్లు, ఏపీటీడీసీ అధికారులను ఆదేశించా రు. విశాఖ ఉత్సవ్ కార్యక్రమం, స్థానికంగా టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు.

### పెట్టుబడులకు ముందుకురావాలి: ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని

గత ఐదేళ్లలో పర్యాటక రంగం అభివృద్ధిలో కుంటుపడిందని ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. సీఎం చంద్రబాబు నూతన టూరిజం పాలసీ తెచ్చి దేశంలోనే పర్యాటక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి తడ వరకు అద్భుతమైన సముద్రతీరం ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గండికోట, అఖండ గోదావరి ప్రాజెక్టులు చేప డుతున్నాం. ఏపీలో వనరులు పెంచి పర్యాటకాన్ని వృద్ధికి స్పష్టమైన కార్యాచరణ రూపొం దించుకున్నాం. టూరిజం శాఖ లోపాలను ఎత్తి చూపుతూనే ప్రమోట్ చేయాల్సిన అవ కాశం మీడియాపై ఉంది. ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి. ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని తెలిపారు.

### జీడీపీతో పాటు ఉద్యోగావకాశాలు

టూరిజం రంగం ద్వారా జీడీపీ అభివృద్ధితో పాటు ఉద్యోగావకాశాలు వస్తాయని పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్‌జైన్ అన్నారు. పర్యాటక రంగంలో రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం. విజన్ 2047 డాక్యుమెంట్‌లో సైతం పర్యాటక రంగానికి ముఖ్యమంత్రి అగ్ర ప్రాధాన్యం ఇచ్చారు. స్టాంప్ డ్యూటీ, టాన్స్ఫర్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయిస్తూ విడుదల చేసిన నూతన పర్యాటక పాలసీ 2025-29 అద్భుతంగా ఉంది. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా దక్కడం శుభపరిణామం. టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం. ప్రభుత్వం తరపున పెట్టుబడిదారులకు సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపారు. విశాలమైన సముద్ర తీరం ఉన్న ఏపీలో బీచ్ టూరిజంపై దృష్టి సారిస్తున్నాం. రాష్ట్రంలో పదుల సంఖ్యలో ఉన్న బీచ్‌లలో ప్రాథమిక మౌలికవసతులు కల్పించి వాటర్ స్పోర్ట్స్‌ను ప్రారం భించాల్సి ఉంది. పర్యాటక అనుమతులకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారు. భవిష్యత్‌లో విశాఖ అంతర్జాతీయ నగరాల జాబితాలో చేరుతుందని జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### రాష్ట్రంలో విభిన్న టూరిజం ప్రక్రియలు

ఇటీవలే తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించామని చెప్పిన టూరిజం ఎండీ ఆమ్రపాలి.. టూరిజం పాలసీ 2025-29పై ఇన్వెస్టర్లకు ప్రజంటేషన్ ఇచ్చారు. టెంపుల్ టూరిజమే కాకుండా విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెట్టబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న టూరిజం సర్క్యూట్‌లపై వివరించారు.

### న్యూ టూరిజం డెస్టినేషన్ సిటీగా విశాఖ

జీడీపీలో రాష్ట్రంలోనే విశాఖపట్టణం నంబర్ వన్ స్థానంలో ఉందని విశాఖ జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాద్ అన్నారు. విశాఖ పట్టణంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు ఆకాశమే హద్దుగా వనరులు, విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులతో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు వచ్చేందుకు అవసరమైన కనెక్టివిటీ ఉన్న నగరం. న్యూ టూరిజం డెస్టినేషన్ సిటీగా విశాఖ ఉంది. హెల్త్ టూరిజంకు విశాఖ చిరునామాగా మారింది. విజయవాడలో ఇప్పటికే సీ ప్లేన్ ట్రయల్‌రన్ విజయవంతమయింది. అరకులో త్వరలోనే సీ ప్లేన్ ట్రయల్ రన్ నిర్వహిస్తాం. విద్యార్థులకు ఉపయోగపడేలా బయోడైవర్సిటీ, జూపార్క్, కంబాలకొండ నేషనల్ పార్క్, మారిటైం, సబ్ మెరైన్, హెలికాప్టర్ మ్యూజియం తదితర ప్రాంతాలను కలిపేలా ఎడ్యుకేషన్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు.

### సదరన్ రీజినల్ కల్చర్ హబ్‌గా అరకు

రాష్ట్రంలో అల్లూరి జిల్లా రెండవ అతిపెద్దది, 73 శాతం అటవీ, పచ్చని ప్రకృతిలో అలారారే ఈ జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. అరకు మొదలుకుని లంబసింగి, మారేడుమిల్లి వరకు పదుల సంఖ్యలో అద్భుతమైన సహజ ప్రకృతి సౌందర్య ప్రదేశాలు ఉన్నాయి. వాటిని సర్క్యూట్‌గా చేస్తే పర్యాటకులను ఆకర్షించవచ్చు. ఇంటర్నేషనల్ టూరిజానికి గేట్ వేగా విశాఖ ఉంటుంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల కు నెలవైన అల్లూరి జిల్లాలో రిలీజియస్, వెల్‌నెస్ టూరిజంను వృద్ధి చేయవచ్చు. థింసా నృత్యం, ఆర్గానిక్ ప్లాంటేషన్లు, అరకు కాఫీ తదితర ప్రత్యేకతలు ఇక్కడి ప్రాంతం సొంతం. మేఘాలయ, మిజోరాంలా అరకును సదరన్ రీజినల్ కల్చర్ హబ్‌గా చేస్తే బాగుంటుంది. అరకు చలి ఉత్సవ్‌లో ఈ ప్రాంతంలోని కల్చర్‌ను, పర్యాట కంగా అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరిస్తాం. ఇన్వెస్టర్లు ముందుకువచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఇది మంచి సమయమన్నారు.

### బీచ్ ఫ్రంట్ టూరిజంలో పెట్టుబడులు పెట్టండి

వైజాగ్, అరకు పర్యాటకుల గమ్యస్థానాలు, అనకాపల్లి ఇండస్ట్రియల్ డిస్ట్రిక్ట్, బీచ్‌తో పాటు పలు గిరిజన ప్రాంతాలు ఉన్న అనకాపల్లిలో పర్యటకాన్ని వృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ అన్నారు. ప్రత్యేకించి తంతడి, సీతాపాలెంలో బీచ్ ఫ్రంట్ టూరిజాన్ని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. స్థానికంగా 80 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ పర్యాటకులకు అవసరమైన రిసార్ట్స్‌లు, మౌలిక వసతులు లేవు. ఇన్వెస్టర్లు ఈ ప్రాం తంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకురావాలి.

# 7 నెలల్లోనే 6 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు

- ఇది సీఎం చంద్రబాబుపై పారిశ్రామిక వేత్తల నమ్మకానికి నిదర్శనం
- ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతం
- యువనేత లోకేష్ యువగళం వల్లే కూటమికి ఘన విజయం
- మంత్రి కొలుసు పార్థసారథి ఉద్ఘాటన



నూజివీడు (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 7 నెలల్లోనే రాష్ట్రానికి 6 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకువచ్చి, 4 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 'బ్రాండ్ ఏపీ'గా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతమైందని, ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడికి వెళ్లినా అక్కడ వారికి రెడ్ కార్పెట్ స్వాగతం పలికారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, ఇండస్ట్రియల్ పాలసీల గురించి దావోస్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు వివరించడంతో మన రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనపరిచి, పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారన్నారు. 2014-19 సంవత్సరాల మధ్య కాలంలో చంద్రబాబునాయుడు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి 11. 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు సాధిస్తే, గత వైసీపీ ప్రభుత్వం ఆయా పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురిచేసి, రాష్ట్రం నుండి వెళ్లిపోయేలా చేసి పారిశ్రామికాభివృద్ధిని కుదేలు చేసిందన్నారు. నూజివీడు దగ్గరలోని మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ వంటి ఎన్నో సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయని, గత ప్రభుత్వం ఆయా పారిశ్రామికవేత్తలను భయపెట్టి తరిమేసిందన్నారు. అత్యధిక తలసరి ఆదాయంతో మన రాష్ట్రాన్ని గొప్పగా నిలిపేలా సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 2. 8 లక్షల రూపాయల తలసరి ఆదాయాన్ని 2047 నాటికి 58 లక్షల రూపాయలకు తీసుకువెళ్లేలా ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ ప్రణాళికలను మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్, ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలు ప్రశంసిస్తూ మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. 10 వేల మంది యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్రంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కానుందన్నారు. 85 వేల కోట్ల రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ, రిలయన్స్ సంస్థ 2 లక్షల కోట్ల రూపాయలతో 500 కంపోస్ట్ బయోగ్యాస్ యూనిట్లను, మిట్టల్-నిప్పన్ స్టీల్ సంస్థ 1.40 లక్షల కోట్ల రూపాయలతో స్టీల్‌ప్లాంట్‌ను, 1.87 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌ను ఎన్‌టీపీసీ ఏర్పాటుచేస్తున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు.

### యువగళంతో అఖండ విజయం

యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర మొదలై 2 సంవత్సరాలు పూర్తయిందని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు, 97 నియోజకవర్గాలలో నారా లోకేష్ పాదయాత్ర చేసి, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారని, లోకేష్ ప్రజలలో కల్పించిన భరోసా కారణంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు అఖండ విజయం అందించారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర కారణంగా రాయలసీమలో మెజారిటీ నియోజకవర్గాల్లో కూటమి విజయం సాధించిందన్నారు. యువగళం పాదయాత్రలో ఎన్నో సమస్యలను తెలుసుకున్న లోకేష్.. అధికారంలోకి వచ్చినవెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. నూజివీడు ప్రాంతంలో మామిడి రైతుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి నూజివీడులో 30 కోట్ల రూపాయలతో మార్కెటింగ్ యార్డ్ అభివృద్ధి చేశామన్నారు.

### పేదల ఆరోగ్య భద్రత ప్రాధాన్యత

పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యను ఇస్తున్నదని, ప్రతీ పేదవాడికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులో క్యాంపు కార్యాలయంలో సోమవారం 16 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 6.55 లక్షల రూపాయల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్యం కారణంగా వైద్య చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు సంబంధిత వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్నామన్నారు. నూజివీడు మండలంలో 8 మందికి 4 లక్షల రూపాయలు, చాట్రాయి మండలంలో 6 గురికి 2. 16 లక్షలు, ఆగిరిపల్లిలో ఇద్దరికి 57 వేల రూపాయలు చొప్పున అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు అక్కినేని చందు, ముసునూరు రాజాబాబు, కాపా శ్రీనివాసరావు, పల్లి నాగరాజు, గొల్లి లక్ష్మీదేవి, శివలక్ష్మి, నాగమణి, పాశం నాగబాబు, ప్రభృతులు, పాల్గొన్నారు.

# చంద్రబాబు అంటే ఓ బ్రాండ్

- రెడ్ బుక్ ఇంకా ఓపెన్ చేయకుండానే విజయసాయిరెడ్డి రాజీనామా
- తప్పు చేసిన ఏఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్
- విశాఖలో యువగళం పాదయాత్ర రెండేళ్ల విజయోత్స సంబరాలు
- పాల్గొన్న ముఖ్యనేతలు... 60 కేజీల కేక్ కట్ చేస్తూ నారా లోకేష్‌కు ప్రత్యేక అభినందనలు



విశాఖపట్నం (చైతన్యరథం): రెడ్ బుక్ ఇంకా ఓపెన్ చేయకుండానే విజయసారెడ్డి రాజీనామా చేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీనామా చేసినా విజయసాయిని వదిలిపెట్టబోమని.. రెడ్‌బుక్ పని ఆగదని పల్లా శ్రీనివాస్ హెచ్చరించారు. వైసీపీ హయాంలో అందరిని ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారని ఆరోపించారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి ఏపీకి అన్యాయం చేశారని అన్నారు. పబ్లిక్ సెక్టార్‌లను ముంచేయాలని జగన్ చూశారని పల్లా శ్రీనివాస్‌రావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని పల్లా శ్రీనివాస్‌రావు అన్నారు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని ఉద్ఘాటించారు. దావోస్‌లో అగ్రిమెంట్లు అవ్వవు, అది చర్చా వేదిక అని చెప్పారు. రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి దావోస్ చాలా ఉపయోగపడుతుందని వివరించారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టేలా చంద్రబాబు కృషి చేశారని పల్లా శ్రీనివాస్‌రావు అన్నారు. యువగలం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా విశాఖపట్నం టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 60 కేజీల భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎంపీ శ్రీభరత్, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, ఘనబాబు, గండి బాబ్జి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యదర్శి పట్టాభి, పీల శ్రీనివాస్, కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు. "2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ చారిత్రాత్మక యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికింది. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసింది. యాత్రలో భాగంగా 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రజలు మరియు కార్యకర్తల సమస్యలను నేరుగా విన్నారు. పాదయాత్ర మొత్తం 97 నియోజకవర్గాల్లో కొనసాగగా, 90 నియోజకవర్గాల్లో టీడీపీ అఖండ మెజారిటీ సాధించింది. యువత, మహిళలు, రైతులు, మైనారిటీల సమస్యలు, ఆశయాలు ప్రతిబింబించాయి. అనేక అడ్డంకులు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ నారా లోకేష్ ఉక్కు సంకల్పంతో ముందుకు సాగారు. రాయలసీమ రాతను మార్చిన ఈ పాదయాత్ర టీడీపీ విజయానికి కీలకంగా నిలిచింది. తాను ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజాప్రభుత్వం పని చేస్తోందని నేతలు స్పష్టం చేశారు. యువగలం పాదయాత్ర టీడీపీ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని" అని నేతలు పేర్కొన్నారు.

**దావోస్‌లో చంద్రబాబు పెద్దన్న పాత్ర పోషించారు : ఎంపీ శ్రీ భరత్**

వైసీపీ ప్రభుత్వంలో సీఎం ఎవ్వరికీ అందుబాటులో ఉండేవారు కాదని.. ఇప్పుడు సీఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్నారని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. దావోస్‌లో చంద్రబాబు పెద్దన్న పాత్ర పోషించారని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికే కాకుండా దేశం గురుంచి మాట్లాడటం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. దావోస్ ఫలాలు తప్పనిసరిగా ఏపీకి అందుతాయని తెలిపారు. యువగళం ద్వారా మంత్రి నారా లోకేష్ ప్రజల్లోకి వెళ్లారని చెప్పారు. ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన తెచ్చుకున్నారని అన్నారు. మంగళగిరిలో ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు లోకేష్ మరింత చేరువయ్యారని చెప్పుకొచ్చారు. తాము కూడా లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు.

**వైసీపీ పాలిట యువగళం దండయాత్ర : ప్రణవ్ గోపాల్**

నాటి యువగళం అడుగులే, నేడు ప్రజాగళంగా మారి ప్రత్యర్థుల గుండెల్లో పిడుగులై పడ్డాయని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. యువనేత నారా లోకేష్ పాదయాత్ర వైసీపీ పాలిట దండయాత్రగా మారి 11 సీట్లకు పరిమితం చేశాయని అన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టి రెండేళ్లు పూర్తి అయినా సందర్భంగా నారా లోకేష్‌కు ప్రణవ్ గోపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి : సంధ్యారాణి

విజయనగరం (చైతన్యరథం): విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఆదివారం ఆమె సాలూరులోని మహాత్మా జ్యోతీరావు పూలే వెనుకబడిన తరగతుల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థినుల సాంస్కృతిక కార్యక్రమాలను తిల కించారు. రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఎండీఎం ఆహార పదార్థాలను పరిశీలించి, రుచి చూశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. సెల్‌ఫోన్‌లను అవరసమైన మేరకే ఉపయోగించాలని బాలికలకు సూచించారు. త్వరలోనే పాఠశాలకు స్థలాన్ని మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, బలగ శ్రీను, పరమేష్, హర్షవర్ధన్, ప్రిన్సిపాల్ మూకల పెంటయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఆర్టీసీని బలోపేతం చేయడానికి పక్కా ప్రణాళిక

అరకు (చైతన్యరథం): ఆర్టీసీని బలోపేతం చేయడానికి పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆర్టీసీ జోనల్ చైర్మన్, టీడీపీ అరకు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ సియ్యారి దున్నుదొర తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతి బస్సు డిపోకు 5 కొత్త బస్సులు కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జోనల్ పరిధిలో ఉన్న అన్ని డిపోల్లోనూ సమీక్షలు జరిపి సమస్యలను కూడా గుర్తిస్తామని చెప్పారు. సంక్రాంతి పండగలో జోనల్ పరిధిలో సుమారు రూ.4కోట్ల 50లక్షలు ప్రయాణికుల ద్వారా ఆదాయం వచ్చిందని, గతంలో కంటే ఇది రెట్టింపు సంఖ్యలో వచ్చిందని చెప్పారు. అలాగే జోనల్ పరిధిలో 165 స్క్రాబ్ బస్సులు ఉన్నట్టు గుర్తించామని తెలిపారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు



అమరావతి (చైతన్యరథం): ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ నారా లోకేష్‌ని ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మానిఫెస్టోలో పెట్టాలని కోరగా ఆనాడు లోకేష్ చంద్రబాబునాయుడుని అదే విధంగా పవన్ కళ్యాణ్‌ని ఒప్పించి మానిఫెస్టోలో ఈ అంశాన్ని పెట్టడం జరిగింది. మానిఫెస్టోలో పెట్టడంతోపాటు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం 'మాఘ శు ద్ధ విదియ 'తిథి నాడు నిర్వహించాలని జీవో నెంబర్ 181 ని విడుదల చేసింది ఎన్డీయే ప్రభుత్వం. ఆర్యవైశ్య ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు తెలిపారు. నాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామని చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆధ్వర్యంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు నారా చంద్రబాబునాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, అవోప మహిళా విభాగం అధ్యక్షురాలు ఆరవీటి నిర్మల, ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ సేగు షణ్ముఖం, విబిజి గ్రూప్ ఫౌండర్ ఎంవీబీ రాజు, ఆర్యవైశ్య సత్ర సముదాయం సెక్రటరీ గురు బ్రహ్మం మరికొందరు ఆర్యవైశ్య నాయకులు నంద్యాల నాగేందర్, పత్తి హిమబిందు, పల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈనెల 31వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం

- ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్



జగ్గయ్యపేట (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు ఇటీవల చేపట్టిన దావోస్ పర్యటన పూర్తిస్థాయిలో విజయవంతమైందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశ్రమల రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కావాల్సిన వాతావరణం దావోస్ పర్యటన కారణంగా ఏపీలో నెలకొందన్నారు. గత ఐదు సంవత్సరాల విధ్వంసకర పరిపాలనలో ఈ రాష్ట్రం నుంచి ఎన్నో పరిశ్రమలను తరిమివేయడం, ఇలాంటి కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎక్కడో దివాళస్థాయికి వెళ్లిన దానిని మళ్లీ 7 నెలల్లోనే పట్టాలపైకి ఎక్కించడానికి అటు చంద్రబాబు, రెండోవైపు లోకేష్ ఇద్దరూ కూడా చేస్తున్న కృషి రాష్ట్ర ప్రజలందరూ కూడా చూస్తున్న విషయం మనందరికీ తెలుసునన్నారు. చంద్రబాబు, లోకేష్ పర్యటన దావోస్‌లో అది ఒక ప్రత్యేకమైన ఆకర్షణగా కనపడిందని, జాతీయ, అంతర్జాతీయ పత్రికలన్నీ ఈ విషయాన్ని తేటతెల్లం చేశాయన్నారు. చంద్రబాబు 1995లో మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు సమైఖ్య రాష్ట్రానికి ఐటీని పరిచయడం జరిగింది, అప్పటికీ భారతదేశంలో ఒక్క బెంగళూరు సిటీ తప్ప ఎక్కడా కూడా ఐటీ అంటే తెలియని పరిస్థితిలో హైదరాబాద్‌ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్ది, ఒక సైబరాబాద్ నగరాన్నే నిర్మించటం మనం చూశాం. మళ్లీ ఈరోజున అమరావతిని 25 ఏళ్ల తర్వాత సాంకేతికంగా కొంత పుంతలు తొక్కుతున్న ఈ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఆధారంగా నేడు అమరావతి పట్టణం నిర్మాణం కాబోతందనేది సుస్పష్టంగా కనపడుతుంది, అదే ఆయన దావోస్‌లో ప్రకటించడం జరిగింది. చంద్రబాబుతో పాటు అనేక రాష్ట్రాల ప్రతినిధులు దావోస్‌లో హాజరయ్యారు, కానీ ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు ఆయా రాష్ట్రాలకే ప్రాతినిధ్యం వహించారు, కానీ చంద్రబాబు అమరావతి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించడంతో పాటుగా అందర్నీ ఒక్క టీంగా దేశాన్ని దృష్టిలోపెట్టుకుని దావోస్‌లో వ్యవహరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిన 20 లక్షల ఉద్యోగాలను అవి ఇప్పటికే స్పష్టంగా కనపడుతున్నాయి, ఇప్పటికే దాదాపు 6లక్షల కోట్ల రూపాయలు ఈ 6, 7 నెలల్లో మన రాష్ట్రానికి పెట్టుబడులుగా రావడం సంభవించింది, వాటికి ఎంవోయూలు కుదుర్చుకున్నారు, కొంతమంది పనులు కూడా ప్రారంభించడం జరుగుతావుంది, ప్రభుత్వం వారికి ప్రకటించిన ఇన్‌సెంటీవ్స్ ఇవ్వడం జరిగింది, ఆ రకంగా ఇప్పటికీ దాదాపుగా 4లక్షల ఉద్యోగాలకీ ఆధారం కూడా కనపడుతుంది. సంవత్సరానికి 5లక్షల ఉద్యోగాల కల్పనకు వాగ్దానం చేసినా ఈ 6, 7 నెలల్లోనే 4లక్షల ఉద్యోగాలకి పునాది వేయడం జరిగిందని నెట్టెం రఘురాం పేర్కొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకుందాం



రాజానగరం (చైతన్యరథం): ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మద్దతుతో బరిలోకి దిగుతున్న పేరాబత్తుల రాజశేఖరంను సమిష్టి కృషితో గెలిపించుకుందామని, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో మాజీ మంత్రి, కె.ఎస్.జవహర్, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు, రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల ఎన్డీయే కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ పర్యటనతో ఏపీలో పరిశ్రమలు రానున్నాయి



భీమవరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన దావోస్ పర్యటనను జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలతో పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ.ఐ.ఐ.సీ ఛైర్మన్ మంతెన రామరాజు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకే వారి ప్రయత్నాలను అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్‌తో పాటు దావోస్‌లో పర్యటించిన అధికారులకు మంతెన రామరాజు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంతెన రామరాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తరపున నారా లోకేష్ సరికొత్త ప్రణాళికతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్తు తరాలవారికి ప్రపంచ దేశాలతో పాటు రాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు లభించాలనే ఉద్దేశంతో నిస్వార్థంగా నీతి నిజాయితీతో పని చేస్తున్నారన్నారు. జనవరి 27వ తేదీన కుప్పంలో మొదటి అడుగుతో యువగళం నవశకం పేరుతో నిర్వహించిన పాదయాత్ర నేటికి రెండు సంవత్సరాల పూర్తయ్యాయని గుర్తు చేశారు. భవిష్యత్ తరాల కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్న నారా లోకేష్‌కు మంచి భవిష్యత్తు ఉందని త్వరలోనే ఏపీకి అనేక పరిశ్రమలు రానున్నాయని తెలిపారు.

## ప్రజా గొంతుక యువగళం పాదయాత్ర

**•నారా లోకేష్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన యనమల దివ్య**



తుని (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 2023 జనవరి 27వ తేదీన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజా గొంతుకగా నిలిచిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యనమల దివ్య వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర పూర్తియి రెండేళ్ళు అయిన సందర్భంగా సోమవారం ప్రత్యేకంగా రూపొందించిన కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ... లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తుని నియోజకవర్గంలో మూడు రోజుల పాటు సాగిందని, తొండంగి, తుని రూరల్ మీదుగా తునిలోని గొల్ల అప్పారావు సెంటర్ వరకు కొనసాగిందన్నారు. ఈ పాదయాత్రలో లోకేష్ కాకినాడ సెజ్ రైతులు, మత్స్యకారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపించే బాధ్యత తీసుకుంటానని భరోసా కల్పించారని దివ్య గుర్తు చేశారు. నియోజకవర్గంలోని తేటగుంట వద్ద యువగళం పాదయాత్ర 3వేలు మైలురాయి దాటిన నేపథ్యంలో ఇక్కడ పైలాన్‌ను ఆవిష్కరించారని అన్నారు. యువగళానికి ఆనాటి ప్రభుత్వం ప్రతిబంధకాలు సృష్టించినా నారా లోకేష్ తగ్గేదేలే అన్నట్లుగా యాత్రను విజయవంతంగా పూర్తి చేశారని, ప్రజల కష్టాలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రణాళికలతో ముందడుగు వేస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్, యనమల లక్ష్మణరావు, చిటికెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ పర్యటన విజయవంతంపై వైసీపీ ఏడుపులు



భీమడోలు (చైతన్యరథం): ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన దావోస్ పర్యటన విజయవంతం అయిందని, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు వ్యాఖ్యానించారు. ఈ మేరకు భీమడోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ... జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రీకొడుకులు రేయింబవళ్ళ కష్టపడుతున్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు. నేడు మరో ఇన్నొవేషన్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీపడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్‌లో నాయకత్వం వహించారు. రాబోయే రోజుల్లో పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామ కానుందని గన్ని వీరాంజనేయులు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకలను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయి. వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్‌కి పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని ఆహ్వానించారు. భేటీ అయిన ప్రతీ పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారు. కానీ జగన్ రెడ్డిలా చేతకాని ప్రభుత్వంలా దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చొని పబ్జీ ఆడుకోలేదు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్‌ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందని గన్ని పేర్కొన్నారు.

## గీత కులాలకు లైసెన్స్ ఫీజు తగ్గింపుపై హర్షాతిరేకాలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గీత కులాలకు ఇచ్చిన హామీ మేరకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించడంతో పాటు లైసెన్సు ఫీజును 50 శాతం మేరకు తగ్గించడంపై రాష్ట్ర శెట్టిబలిజ, గీత కులాల కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. బీసీలు, గీత కార్మికుల పట్ల తెలుగుదేశంపార్టీకి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా స్థానిక లాలాచెరువు జంక్షన్‌లో ఉన్న శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు ముందుగా దొమ్మేటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పాలాభిషేకం చేసారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదపాత్ర నిర్వహించి రెండేళ్ళ పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, తన లాంటి యువ ఎమ్మెల్యేలకు నారా లోకేష్ స్ఫూర్తిదాయకమన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రాగానే గీత కులాలకు 10 శాతం మద్యం దుకాణాలకు చెల్లించే లైసెన్స్ ఫీజులను కూడా 50 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. గీత కులాలు, కార్మికుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఇది కొత్త చరిత్ర అని, గీత కులాలు, కార్మికుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న చిత్తశుద్ధి ఇదేనన్నారు. టీడీపీ ప్రభుత్వానికి గీత కులాలు ఎప్పటికీ రుణ పడి ఉంటాయన్నారు.

## సమష్టిగా పనిచేసినప్పుడే దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించగలం : చీఫ్ విప్ జీవీ

**•వినుకొండ ఎంపీడీవో కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ ప్రజా దర్బార్**



వినుకొండ (చైతన్యరథం): ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కలిసి పనిచేసినప్పుడే దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించగలుగుతామని, అందుకోసం ప్రజాదర్బార్ వంటి కార్యక్రమాలు సరైన వేదికలుగా నిలుస్తాయని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందన్న ఆయన... ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌ల స్ఫూర్తితో తాను వినుకొండలో ప్రజాదర్బార్‌ను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. వినుకొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ వినతులు స్వీకరించి భరోసా కల్పించారు. ప్రజా దర్బార్‌కు వివిధ సమస్యలపై 122 అర్జీలు వచ్చాయి. అవన్నీ ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన జీవీ అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అర్జీలు తిరిగి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా ఓటర్ల జాబితా నిర్వహణలో మెరుగైన పనితీరు కనబరిచి ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారి పురస్కారం అందుకున్న వినుకొండ తహసీల్దార్ సురేష్ నాయక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎప్పుడు ఫోన్ చేసి ఒక్క మాట చెప్పిన మరిచిపోకుండా, పక్కన పెట్టకుండా పూర్తి చేస్తారన్నారు. అలా బాధ్యతగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తున్నట్లే బాధ్యతారహితంగా వ్యవహరించిన వారిపట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులున్నది ప్రజాసమస్యలు పరిష్కరిం చడానికే అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు, నాయకుల్ని పదిసార్లు తిప్పించుకోవద్దని, అర్హత ఉన్నవారికి పింఛన్లు, ఇళ్లు, ప్రజలకోసం అధికారులు నిలబడి పనిచేయాలని సూచించారు. పేదలు, ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాల వారిని చిన్నచూపు చూస్తే మాత్రం మూల్యం చెల్లించుకుంటారన్నారు. కూటమి నాయకులు సమస్యలు తీసుకుని వస్తే స్పందించాలి, పనులు చేయాలన్నారు. లంచాల కోసం ఎవర్ని ఇబ్బంది పెట్టవద్దని, తనవద్దకు అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే ప్రతిదరఖాస్తుని అధికారులు పరిష్కరించాలన్నారు. పరిశీలన చేస్తామని గుర్తుంచుకోవాలన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా : తంగిరాల సౌమ్య

## •రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు



నందిగామ (చైతన్యరథం): ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనులకు సౌమ్య శ్రీకారం చుట్టారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం, కొత్త బెల్లంకొండవారిపాలెం, పెద్దవరం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.35 లక్షలతో సీసీ రోడ్లు, రూ.193 లక్షలతో కోనాయపాలెం (కాట్రేనిపల్లి – పెద్దవరం) బండిపాలెం గ్రామ తారు (బీటీ) రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం గ్రామంలో రూ.17.50 సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. క్రిక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండవారి పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన క్రిక్స్ యాజమాన్యానికి సౌమ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం కన్నీళ్లు తుడిచిన యువగళం : శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): “సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది. ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు.” అని టీడీపీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. జనం కన్నీళ్లు తుడుస్తూ బాధితులకు భరోసా ఇస్తూ పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ నేటికీ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాదయాత్ర సందర్భంగా యువత మహిళ వృద్ధులకు విద్యార్థులకు యువతకు20 లక్షల ఉద్యోగాలు సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో పొందుపరచటం అనేక హామీలను ఇవ్వడం వారికి భరోసా కల్పించడం నేడు ఆ హామీలను అమలుపరిచే దిశగా అడుగులు వేయటం ఎంతో సంతోషకరమన్నారు.



# పేదలపాలిట సీఎంఆర్ఎఫ్ ఓ వరం : నక్కా ఆనందబాబు

వేమూరు (చైతన్యరథం): పేదలపాలిట వరంలా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని మాజీమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. అమృతలూరు మండలం తురుమెళ్ల గ్రామానికి చెందిన కొసరాజు నాగశ్రీ, పెదపూడి గ్రామానికి చెందిన పెదపూడి ప్రకాశరావు, భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన పప్పాల లోహిత, అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం ఖర్చు చేసిన బిల్లను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సిఫార్సు లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ పెట్టుకోగా... ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఎల్‌వోసి ద్వారా నిధులు విడుదల అయ్యాయి. మొత్తం రూ.98,357 మంజూరు కాగా వాటిని సోమవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.



# రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చిన యువగళం

## •పాదయాత్రతో ప్రజలకు నమ్మకం, ధైర్యం కలిగించారు : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకుతింటూ, అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టి ప్రజాకంఠక పాలన చేసిన జగన్ సర్కార్‌పై నారా లోకేష్ 2023 జనవరి 27వతేదీ పూరించిన సమరశంఖం యువగళం పాదయాత్ర ప్రారంభించి సరిగ్గా నేటికి రెండేళ్లు పూర్తి అయ్యాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోమవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ... 226 రోజులపాటు 3132 కి.మీల మేర సాగిన యువగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ ప్రకాశం బ్యారేజీ దగ్గర 2,500 కి.మీ మైలురాయిని ఆవిష్కరించారని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 2023లో ఆగస్టు 19, 20, 21వ తేదీల్లో మూడు రోజుల పాటు సాగిన యువగళం పాదయాత్రకి ప్రజలు బ్రహ్మరథం పట్టగా, గన్నవరంలో నిర్వహించిన బహిరంగ సభకు జనం ఒక ప్రభంజనంలా తరలిరావటంతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తాయని అన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ జగన్ సర్కార్ ను, వైసిపి నాయకుల అవినీతిని సవాల్ చేయటంతో అరాచక పాలకుల్లో భయం పుట్టించిందన్నారు. ప్రజల కష్టాలు వింటూ వారి కన్నీళ్లు తుడుస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సాగిన పాదయాత్రకి ప్రజలు నీరాజనాలు పలకటమే కాదు...తమకి కావాల్సిన ప్రజా ప్రభుత్వాన్ని ఓటు హక్కుతో సాధించుకున్నారు. మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మాత్రమేకాదు..ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటంలోను కీలకపాత్ర పోషించిందని కొనియాడారు. దావోస్‌లో ఏపీ బ్రాండింగ్ పైనే దృష్టి జగన్ సర్కార్ నిర్ణయాలతో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అంధకారంలోకి వెళ్లిపోయింది. ఆ రంగంలో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి రాష్ట్రానికి మంచి ఫలితాలను అందించబోతుందని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జగన్ అరాచకపాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీ పునరుద్ధరణే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ తమ గళాన్ని వినిపించడంలో సఫలీకృతులయ్యారన్నారు. నాలుగురోజులపాటు జరిగిన ఈ సదస్సులో 30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ ముఖాముఖి భేటీ అయ్యారని తెలిపారు. ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో 50కి పైగా కంపెనీలు వచ్చాయని... యువతకు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించినట్లు వెల్లడించారు.

# వ్యవసాయానికి పశుపోషణ తోడైతే రైతులకు అదనపు ఆదాయం : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): రైతులు వ్యవసాయంతో పాటు, అదనపు ఆదాయం కోసం పశుపెంపకంపై కూడా దృష్టి పెట్టాలని, పశుపోషణను ప్రోత్సహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఏపీ పశు గణాభివృద్ధి మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మేలుజాతి లేగదూడల ప్రదర్శన కార్యక్రమం సోమవారం చిలకలూరిపేట రూరల్ మండలం మానుకొండవారిపాలెంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లేగదూడల్ని, వాటికి అందిస్తున్న మందుల్ని పరిశీలించారు. అనంతరం స్థానికులు, రైతుల్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, మేకలను పరిశీలించి వాటి ఆనారోగ్యానికి తగిన చికిత్సలు చేసి, మందుల్ని ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, 20వ తేదీన మొదలైన ఈ కార్యక్రమం 31వరకు కొనసాగుతుందని, రైతులు తమ పశువుల రక్షణకోసం తమకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పుల్లారావు సూచించారు. పాడిపరిశ్రమకు మానుకొండవారి పాలెం పెట్టింది పేరని, రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలు వ్యవసాయంలో, పాడిపోషణలో పోటీపడటం నిజంగా అభినందించాల్సిన విషయమన్నారు. ఎక్కువ పాలు ఇచ్చే హర్యానా జాతి గేదెల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని పుల్లారావు సూచించారు. గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్ల వంటి వాటి పెంపకానికి ప్రభుత్వాలు అందించే సబ్సిడీలు, పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. తమ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చాలన్న గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన పుల్లారావు, గ్రామస్తులంతా ఒకమాటపై ఉండి ఏకగ్రీవంగా తీర్మానం చేసి, రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను అందచేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు ఉపసంచలకులు పి. రామారావు, సహయ సంచాలకులు టీ.శ్రీనివాసరావు, జి.రామ్మోహన్ రావు, శ్రీలత , జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు జవ్వాజి మదన్ మోహన్, కల్లి వీరారెడ్డి, యస్.యస్. సుభని, టీడీపీ కరిముల్లా, గట్టినేని రమేష్, అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం రాష్ట్ర దశ-దిశను మార్చింది

## ●పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం (చైతన్యరథం): నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళంలో లోకేష్ వేసిన తొలి అడుగు రాష్ట్ర దశ–దిశను మార్చిందని అన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనా, ఎన్నో ఇబ్బందులు సృష్టించినా, కుళ్ళు కుతంత్రాలతో అడ్డుకోవాలని చూసినా, జీవోలు తెచ్చినా, మైక్ లేకుండా చేసినా , జనం గొంతుకగా ప్రశ్నించారని అన్నారు. ఊరు, వాడ, పంచాయితీల్లో, మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో నాటి ప్రభుత్వ తప్పులని ఎత్తి చూపుతూ, ప్రజా సమస్యల్ని ఎలుగెత్తి చాటుతు మాట్లాడిన తీరు అమోఘమని కొనియాడారు. జనమే బలమై, బలగమై లోకేష్ నిలిచారన్నారు. రాష్ట్రాన్ని కాపాడడంలో యువగళం పాదయాత్రలో లోకేష్ వేసిన ప్రతి అడుగు తెలుగుదేశం శ్రేణుల్లో నమ్మకం, పోరాటం, కేసులకు వెరవని తత్వం, ఉత్సాహం,ఉద్వేగం ఎమోషన్‌గా మారిందన్నారు. లోకేష్ ఇచ్చిన భరోసా కొండంత అండగా 16వ శాసనసభ ఎన్నికలకు ఒక మైలు రాయి అయ్యిందన్నారు. ఇప్పటికీ యువగళం పాట లోకేష్ పాదయాత్రను ను గుర్తు చేస్తుందన్నారు. ఒక అడుగుతో ప్రారంభమైన లోకేష్ పాదయాత్ర విజయవాడ వచ్చేసరికి జైత్రయాత్రగా మారిపోయిందని... గన్నవరం సభలో చెప్పిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు, అప్రతిహా జైత్రయాత్రగా లోకేష్ రాజకీయ జీవితం విలసిల్లాలని .... బాసిల్లాలని మనస్ఫూర్తిగా దేవదేవుని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది టీడీపీనే

- అన్ని విధాలుగా బీసీలను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనే
- ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు అనేక పథకాలు తీసుకొచ్చారు
- బీసీలకు ప్రతి పథకం టీడీపీ నుంచే ప్రారంభమైంది
- వెల్లడించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- గుంటూరులో అట్టహాసంగా బీసీ మంత్రుల అభినందన సత్కార సభ



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ హయాంలో మంత్రులకు ఎలాంటి అధికారం లేదని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. బీసీల ధైర్యాన్ని చూపించి పార్లమెంటులో తాను గట్టిగా నిలబడ్డానని తెలిపారు. తనను గతంలో పార్లమెంటులో అవమానించేలా వైసీపీ సభ్యులు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రన్నాయుడు వారసుడిగా వచ్చిన తనను 3సార్లు ఎంపీగా గెలిపించారని గుర్తుచేశారు. వయసులో చిన్నవాడినైనా తనకు కేంద్రమంత్రిగా చంద్రబాబు అవకాశం కల్పించారని చెప్పారు. బీసీలంటే చంద్రబాబుకు ఎంత ప్రేమో చెప్పేందుకు తానే నిదర్శనమన్నారు. బీసీలంతా ఐకమత్యంతో పనిచేసి సమస్యల పరిష్కారం కోసం పని చేద్దామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం గుంటూరు జిల్లాలో రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి,ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో జరిగిన అభినందన సత్కార కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఏపీలో బీసీల నాయకత్వానికి స్వర్గీయ ఎన్టీఆర్ పునాదులు వేశారని తెలిపారు. నేటి తరానికి ఈ విషయాలన్నీ తెలియజెప్పాల్సిన అవసరముందని అన్నారు. పంచాయతీ మెట్లు ఎక్కలేని బీసీలను పార్లమెంటు మెట్లు ఎక్కేలా తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ వేసిన పునాదులను పటిష్టం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. బీసీలకు ఏదైనా కొత్త పథకం ప్రారంభమైందంటే అది కేవలం టీడీపీ హయాంలోనే అని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలతో బీసీలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని అన్నారు. బీసీ బిడ్డలు నేడు వైద్యులుగా, ఇంజనీర్లుగా దేశవిదేశాల్లో స్థిరపడేందుకు చంద్రబాబు కృషి చేశారని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ఒక్కరితో సాధ్యం కాదు... అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని ఏలే తరంలో మన బీసీలు కూడా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా అండగా నిలిచారు కాబట్టే టీడీపీ అభ్యర్థులకు రికార్డు మెజార్టీలు దక్కాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

### బీసీలు ఆర్థికంగా ఎదగాలి : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

బీసీలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా బీసీలు ఒక యంత్రాలుగా పనిచేశారని, బీసీలను ఓటు బ్యాంకుగా చూశారే తప్పా... రాజ్యాధికారం కల్పించలేదన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే బీసీలను చట్ట సభల్లోకి తీసుకొచ్చారని, తెలుగుదేశంపార్టీకి బీసీలు పునాదులు లాంటి వారని అన్నారు. సమాజంలో సగభాగం బీసీలు ఉన్నారని, బీసీల ఐకమత్యమే మనకు బలమన్నారు. బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, బీసీలు టీడీపీకి అండగా ఉంటారనే కారణంతోనే దుర్మార్గుడైన జగన్‌రెడ్డి బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలివేశాడని మండిపడ్డారు. బడ్జెట్‌లో బీసీలకు ఒక్క రూపాయి కేటాయించకుండా, బీసీ పథకాలను రద్దు చేసి, బీసీలను భయపెట్టి లొంగ తీసుకోవాలని చూసి వ్యక్తి జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ నేతలపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపినా కూడా బీసీలు ఏమాత్రం భయపడకుండా తిరిగి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చామన్నారు. వైసీపీ హయాంలో 54 కార్పోరేషన్లు ఏర్పాటు చేశానని గొప్పగా చెప్పుకున్న జగన్‌రెడ్డి నిధులు కేటాయించకుండానే మోసం చేశారని అన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి దారపరించిందన్నారు. జగన్‌రెడ్డి బీసీలకు ప్రాధాన్యం లేని శాఖలకు మంత్రులను చేస్తే, చంద్రబాబునాయుడు మాకు సముచిత స్థానం కల్పించారని, ఏడు నెలల్లో బీసీలకు టీటీడీ ఈఓగా, రాష్ట్ర డీజీపీగా, ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీగా నియమించిన ఘనత చంద్రబాబునాయుడుకు దక్కిందన్నారు. దగాపడిన ఏపీని నిలబట్టేందుకు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి విజయవంతం అయ్యారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

### బీసీ నిధులు దుర్వినియోగం చేసిన వ్యక్తి జగన్ : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

బీసీ నిధులు దుర్వినియోగం చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీలకు విదేశీ విద్య, సబ్‌ప్లాన్ నిధులను దుర్వినియోగం చేసి దారి మళ్లించి దోచుకున్నారని మండిపడ్డారు. తూర్పుకాపు కులం తనకు మంత్రిగా అవకాశం ఇవ్వడం బీసీలకు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. రూ.1.50 వేల కోట్ల కేటాస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీనిచ్చి వెంటనే రూ.39వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. బీసీల పక్షపాతిగా సీఎం చంద్రబాబునాయుడు నిలిస్తే... బీసీల ద్రోహిగా జగన్ నిలిచారని అన్నారు.

### బీసీల హాస్టళ్ళలో సమూల మార్పులు : మంత్రి సవిత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల హాస్టళ్లలో సమూల మార్పులు వచ్చాయని, బీసీ గళాన్ని గల్లి నుండి ఢిల్లీ వరకు వినిపించేందుకే రామ్మోహన్‌నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశం కల్పించారని అన్నారు. బీసీల హక్కుల కోసం పోరాడిన నాపై 24 అక్రమ కేసులు పెట్టిన ఘనుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టి బీసీలను అందులో భాగస్వాములను చేశారని, కురుబ కులం నుండి నన్ను మంత్రిని చేసిన చంద్రబాబునాయుడుకు రుణ పడి ఉంటామని అన్నారు. బీసీల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని... రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాలు ఏర్పాటు చేస్తున్నామని, రెసిడేన్షియల్ స్కూల్‌కు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. బీసీ ప్రజాప్రనిధులు అండగా ఉంటామని, ప్రతి బీసీ సోదరుడు గర్వంగా సంతోషంగా జీవించాలని సవిత కోరారు.

### బీసీల గొంతు కోసిన జగన్‌రెడ్డి : మంత్రి కోలుసు పార్థసారథి

బీసీలను జగన్మోహన్‌రెడ్డి నమ్మించి గొంతు కోశారని మంత్రి కోలుసు పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ఫలాలను జగన్‌రెడ్డి దోచుకొని తిని, బీసీలు, మైనారిటీ, ఎస్సీలను మోసం చేశారని అన్నారు. పేదలకు సంక్షేమం పేరుతో బూటకపు బటన్లు నొక్కి మోసం చేశారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ఖనిజాలు, వనరులు దోచుకొని తిని పథకల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టారని అన్నారు. జగన్‌రెడ్డి నాయకత్వంలో తమలాంటి వారికి స్వేచ్ఛ లేదని, చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త తయారు కావాలని, భావితరాల గురించి ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. బీసీల ఎదుగుదలకు బ్యాంకులు సహకరించాలని, చంద్రబాబునాయుడు పేదల గృహ నిర్మాణానికి 2.5 లక్షలు ఇస్తే, జగన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం రూ.1.5 ఇచ్చిన దానికి రూ.30 వేలు కలిపి ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. బీసీలపక్షాన నిలబడే టీడీపీకి సహకరించాలని పార్థసారథి కోరారు.

### బీసీలను అక్కున చేర్చుకున్న పార్టీ టీడీపీ : గళ్ళా మాధవి

తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపిస్తే, దానిని శిఖరాగ్రాలకు చేర్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. రాజకీయంలో ఏమాత్రం నేపథ్యం లేని తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. ప్రజాసేవ చేయాలనే వారికి తొలి ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బీసీలకు రాజకీయంగా అవకాశం ఇచ్చిన తరుణంలో నన్ను భారీ మెజారిటీతో గెలిపించటం కోసం కృషి చేసిన నా బీసీ నేతలకు, ఎన్డీయే కూటమి నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. విజనరి లీడర్ చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని, దావోస్‌లో పెట్టుబడులు సదస్సు నుంచి పెద్దఎత్తున నిధులు సాధించారని అన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టి నేటికి రెండేళ్లు పూర్తియిందని, ఈ పాదయాత్ర లోకేష్‌లోని మాస్ లీడర్‌ను బయటకు తీసుకొచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, మొహమ్మద్ నసీర్, ఏపీ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, డేగల ప్రభాకర్, టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వెములకొండ శ్రీనివాస్, తాడిశెట్టి మురళీ, సింహాద్రి కనకాచారి, గుర్రపుసాల రామకృష్ణ, బండపల్లి శ్రీనివాస్ రావు, లక్ష్మి, నాగేశ్వరావు, రావికుమార్, భాస్కర్, గద్దం శ్రీనివాస్, రమణ, వేములకొండ శ్రీనివాస్, పేరయ్య, చంద్రశేఖర్, రాచకొండనాగేశ్వరరావు, పరమేశ్వరరావు, చంద్రగిరి బాబు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో లీడర్ల కంటే లోఫర్లు ఎక్కువ : ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



మైలవరం (చైతన్యరథం): వైసీపీ లీడర్ల కంటే లోఫర్లు ఎక్కువ అని, జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ విధానాలు నచ్చక ఒక్కొక్కరు వైసీపీని వీడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన విజయవంతమైందని, వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రేయింబవళ్ళు కష్టపడుతున్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. నేడు మరో ఇన్నొవేషన్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారన్నారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు గారు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్లో నాయకత్వం వహించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకులను కొరికే చలిని (-6) సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడినశ్రమ సత్ఫలితాలనిస్తున్నాయి. అని వసంతకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పల్లెలకు మహర్దశ పట్టుకుందని కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. మూలపాడు గ్రామంలో రూ.75 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఇప్పటికే పూర్తి చేయగా జనవరి మొదటివారంలో ప్రారంభించామన్నారు. ఇప్పుడు తాజాగా మరో రూ.1.50 కోట్లు మూలపాడు గ్రామాభివృద్ధికి కేటాయించినట్లు కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.





# కనిగిరిలో మంత్రి డోలా పర్యటన

◆ పీసీపల్లిలో సీసీ రోడ్లు ప్రారంభం

◆ కంచర్లవారిపల్లి హైస్కూల్ విద్యార్థులతో మధ్యాహ్న భోజనం

◆ పాల్గొన్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, (చైతన్యరథం) :రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన నుంచి విముక్తి కలిగించడానికి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి అధికారంలోకి తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులు పెట్టాలన్న పిలుపుతో చేపట్టిన దావోస్ పర్యటన విజయవంతం కావడం హర్షణీయమన్నారు. త్వరలో కనిగిరికి ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు. సాంకేతిక సమస్య వల్ల బయో గ్యాస్ ప్రాజెక్టు తాత్కాలికంగా నిలిచిందన్నారు. అవన్నీ క్లియర్ చేసుకుని త్వరలో శంకుస్థాపన జరుపుకుంటుందన్నారు.

మంత్రి డోలా మాట్లాడుతూ పీసీ పల్లిలో సుమారు 2 కోట్ల రోడ్లను ప్రారంభించామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లో 23 కోట్లతో రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇంకో 10 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలో కూడా రోడ్ల పనులు జరిగాయన్నారు. అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కష్టపడే నాయకుడు ఉగ్రనరసింహారెడ్డి అని ప్రశంసించారు. యువ మంత్రి నారా లోకేష్ యువగళం యాత్ర ప్రారంభించి పూర్తయిందన్నారు. లోకేష్ ప్రజల కష్టాలు చూసి వారి సమస్యలు స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కార దిశగా అడుగులు వేశారన్నారు. దావోస్ పర్యటనతో ఎన్నో పరిశ్రమల రాకకు రంగం సిద్ధం చేశారన్నారు. ప్రతి కుటుంబం కూడా సాధికారత సాధించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యం అన్నారు. నంబర్ 2 స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి అన్నీ తానై ఉన్న వైసీపీకి రాజీనామా చేసాడంటే ఆ పార్టీ మీద నమ్మకం ఎంత ఉందో తెలుస్తోందన్నారు. టిడ్కో ఇళు త్వరలో కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కనిగిరి మండలం కంచర్లవారిపల్లి హై స్కూల్లో విద్యార్థులతో కలిసి మంత్రి డోలా, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కలసి భోజనం చేసి సంతోషం వ్యక్తం చేశారు.





# విద్యుత్ నిపుణుల సమస్యల పరిష్కారానికి కృషి

◆మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణంలోని పిడిఆర్ కళ్యాణమండపంలో రాయచోటి పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో చాలామంది ఎలక్ట్రిషన్ పనిచేస్తూ జీవిస్తున్నారని వారందరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎలక్ట్రిషన్ వర్కర్ల కోరిక మేరకు అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దావోస్ పర్యటన సూపర్ సక్సెస్

◆ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో ఏపీదే ప్రత్యేక ఆకర్షణ

◆ త్వరలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు

◆ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, (చైతన్యరథం) :రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ అయ్యిందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్ష వ్యక్తం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2025 సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆయన నిర్వాకం వల్ల పారిశ్రామిక రంగం చీకట్లోకి వెళ్లిందన్నారు. ప్రస్తుతం ఆ రంగానికి కొత్త వెలుగులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు యువ నాయకులు రాష్ట్రమంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. గతంలో ఐటీ రంగాన్ని తెలుగు ప్రజలకు పరిచయం చేసి తెలుగు వాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలతో భేటీ అయ్యారని తెలిపారు. ఏడు పదుల వయసులో మైనస్ ఆరు డిగ్రీల చలిని సైతం లెక్కచేయకుండా దావోస్ వీధుల్లో వారిద్దరూ శ్రమ పడ్డారని, ఇద్దరి కృషి వల్ల 20 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం కలిగిందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి మెప్పించారని చెప్పారు. భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి రాష్ట్రానికి తప్పకుండా వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారని అన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి లాగా చేతకాని ప్రభుత్వంలో దావోస్ వెళ్లకుండా ఇంట్లో కూర్చుని పబ్జీ ఆడుకోలేదని విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి తీసుకురాలేనన్ని పెట్టుబడులు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల లోనే సాధించటం చంద్రబాబు పనితీరుకు, ముందు చూపునకు నిదర్శనం అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి జెటాక్స్‌తో పారిశ్రామికవేత్తలను బెదిరించి పారిపోయేలా చేశారని విమర్శించారు. తన కేసుల నుంచి బయటపడేందుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు విశాఖ ఉక్కును అమ్మేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తే చంద్రబాబు గాడి తప్పిన అన్ని రంగాలను తిరిగి గాడిలో పెట్టారని అన్నారు.



# సెల్యూట్ ఎమ్మెల్యే సార్

◆ నారాయణస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే

◆ ఎన్నో ఏళ్లగా ఎదురు చూపులు

◆ దగుమాటి చొరవతో కదిలొచ్చిన ఎర్రబస్సు

కావలి, (చైతన్యరథం) : దగదర్తి మండలం నారాయణపురం గ్రామంలో ఆర్టీసీ బస్సు సర్వీసులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాల నుంచి బస్సు సర్వీసు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల కోరికను తీర్చిన ఎమ్మెల్యే కావలి నుంచి దగదర్తి మండలం నారాయణపురం, అనంతపురం, దామవరం మీదుగా నెల్లూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసును సోమవారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బస్సు ఎక్కి టికెట్ తీసుకొని కార్యకర్తలు గ్రామస్థులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల నుంచి బస్సు లేక ఇబ్బంది పడుతున్న మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. దీన్ని ప్రజలు, విద్యార్థులు, రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# దావోస్ పర్యటన గ్రాండ్ సక్సెస్

◆ సీఎం చంద్రబాబు కృషితో ఏపీకి కొత్త శకం

◆ 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

◆ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో ఏపీ పారిశ్రామిక రంగం తిరిగి జీవం పోసుకుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ దావోస్ పర్యటనలో భాగంగా ప్రపంచ దిగ్గజాలతో ముఖ్యమంత్రి భేటీ జరిపి రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించారన్నారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్) రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో చర్చలు జరిపారన్నారు. తెలుగువాడి కీర్తిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తుండగా, చంద్రబాబు మాత్రం దేశం మొత్తానికి నాయకత్వం వహించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాలలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చి, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో దావోస్‌లో కష్టపడి పనిచేశారన్నారు. వెళ్లిన ప్రతి చోట చంద్రబాబు, లోకేష్‌కు పారిశ్రామికవేత్తలు ఘన స్వాగతం పలికారన్నారు. ఏపీలోని అపార వనరులు, మౌలిక సదుపాయాలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ వివరించారన్నారు. భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి ఏపీలో పెట్టుబడులు పెడతామని హామీ ఇచ్చారన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు చంద్రబాబు విజన్‌ను మెచ్చుకున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు.యువతకు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయన్నారు. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చారన్నారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా తీర్చిదిద్దారు.

# సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం

దగదర్తి, (చైతన్యరథం) : దగదర్తి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు అత్యధిక సంఖ్యలో విచ్చేసిన అర్జీదారులకు మాలేపాటి స్వగృహం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు భోజనం ఏర్పాట్లు చేశారు. వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులతో, పలు సమస్యలపై వచ్చిన ప్రజలతో కాసేపు చర్చించారు. ప్రతి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.





శివరాత్రి బ్రహ్మోత్సవాలకు..

## శ్రీకాళహస్తిలో పకడ్బందీగా ఏర్పాట్లు

**- పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల**

శ్రీకాళహస్తి (చైతన్యరథం) : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో కలిసి దేవాలయ పరిసరాలను శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలన్నారు.

# కొత్త ఆర్టీసీ సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

**- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి**

గిద్దలూరు, (చైతన్యరథం) : ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు సోమవారం సాయంత్రం ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఆవరణలో నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి, ఆర్టీసీ బస్సును నడిపి బస్సులను ప్రారంభించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం 5 నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులతో డిపో మేనేజర్ తో కలిసి గిద్దలూరు డిపోను అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల చంద్రశేఖర్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, మండల రెవిన్యూ అధికారి ఆంజనేయరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దావోస్ పర్యటన విజయవంతం

**- దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, (చైతన్యరథం) : సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమయిందని దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దావోస్ సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకుచాటడం ద్వారా పర్యటన ఏపీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ ఐటి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను సాధించాలని అహర్నిశలు కృషి చేశారు. తన పుట్టినరోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి మంచి ఫలితాలే లభిస్తున్నాయన్నారు. దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సీఈవో రవికుమార్‌తో మంత్రి లోకేష్ చేసిన చర్చలు ఫలించాయన్నారు. ఈ విధంగా దావోస్ లో మూడు రోజులపాటు చంద్రబాబు బృందం దిగ్గజ కంపెనీలతో వరుస సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి గల అనుకూలతను వారికి వివరించారన్నారు. వారు ఏపీలో పెట్టుబడులకు పెట్టడానికి ముందుకు వచ్చే విధంగా ఒప్పించడం ద్వారా దావోస్ పర్యటన విజయవంతమైందని అన్నారు.

దావోస్ పర్యటనలో

# ప్రపంచ దిగ్గజాలతో సీఎం చంద్రబాబు భేటీ విజయవంతం

**- రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్**

**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

గిద్దలూరు, (చైతన్యరథం) :సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయిందని, వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం చంద్రబాబు, లోకేష్ రేయింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని, నేడు మరో ఇన్నొవేషన్ కు చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ చంద్రబాబు అయ్యారని అన్నారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్ లో నాయకత్వం వహించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకులను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్ లకు పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారన్నారు. కమిషన్ల కోసం కకృత్తిపడి చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, స్టార్టప్ కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను జగన్ రెడ్డి తరిమేశాడన్నారు. జే ట్యాక్స్ పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి



పారిశ్రామికాభివృద్ధిని గాలికి వదిలేశాడన్నారు. కేసుల నుంచి విముక్తి పొందేందుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు, విశాఖ ఉక్కును అమ్మేందుకు జగన్ రెడ్డి ప్రయత్నించాడన్నారు. కానీ గాడితప్పిన అన్ని రంగాలను చంద్రబాబు తిరిగి గాడిలో పెట్టారన్నారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. 2019లో వైసీపీ వచ్చాక 'బ్రాండ్ ఏపీ'గా ఉన్న మన రాష్ట్రాన్ని 'బిల్డప్ ఏపీ'గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టాయని, యువతకు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్ దన్నారు. జనవరి 8న విశాఖలో రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోది శంకుస్థాపన చేశారన్నారు. టీసీఎస్, బీపీసీఎల్, రిలైన్స్, గ్రీనోకో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టి యువనేత లోకేష్ రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసారని అన్నారు.

కూటమి సారథ్యంలో రాష్ట్రాభివృద్ధికి

# తండ్రీ కొడుకుల అవిశ్రాంత కృషి



**- ఓర్వలేక విధ్వంసక వైసీపీ విమర్శలు**

**- కళ్ళుండీ కబోధులుగా మారిన నేతలు**

**- శాప్ ఛైర్మన్ రవినాయుడు**

**- టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్**

తిరుపతి, (చైతన్యరథం) : సీఎం చంద్రబాబు బృందం నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతం అయిందని టీడీపీ నాయకులు రవినాయుడు, గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రి కొడుకులు రేయింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. ఇప్పుడు ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తోందన్నారు. వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్‌కు పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు అంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని ఆహ్వానించారన్నారు. భేటీ అయిన ప్రతీ పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతా సానుకూలంగా స్పందించారు. కానీ జగన్ రెడ్డిలా చేతకాని ప్రభుత్వంలా దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చొని పజ్జీ ఆడుకోలేదన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. దావోస్‌లో పర్యటించిన నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిసినంత మంది పారిశ్రామికవేత్తలను జగన్ రెడ్డి జీవితంలో కలిసి ఉండరన్నారు.

**రాజకీయాల్లో సంచలన ఘట్టం యువగళం**

అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించిన రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని టీడీపీ నాయకులు రవినాయుడు, గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ముఖ్యంగా సీమ ప్రజల కోసం కడపలో మిషన్ రాయలసీమపేరుతో డిక్లరేషన్ ను ప్రకటించారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రతిబింబిస్తూ ఎన్ డిఎ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించింది. పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్... ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. పోలీసు వలయాలు, పరదాల మాటున కాకుండా అనుక్షణం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వాడే ప్రజానాయకుడని ఆచరాత్మకంగా నిరూపిస్తున్న యువకెరటం నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు.







ముఖ్యమంత్రిని కలిసిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర (చైతన్యరథం): మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామితో రాష్ట్ర సచివాలయానికి వెల్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎం.ఎస్.రాజు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. మడకశిర నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# లోకేష్ యువగళం.. వైసీపీ పాలన అంతం

## ◆యువనేత పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు
## ◆అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టీకరణ
## ◆యువగళంకు రెండేళ్లు పూర్తి

### రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు

అనంతపురం (చైతన్యరథం): వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగళం ద్వారా ముందుకొచ్చారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తైన సందర్భంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, నారా లోకేష్ యువగళం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిందన్నారు. ఆరోజు పాదయాత్రకు జగన్‌రెడ్డి అనేక ఇబ్బందులు కల్గించారని మండిపడ్డారు.

అప్పటి వరకు నిరుత్సాహంలో ఉన్న క్యాడర్‌కు యువగళం ధైర్యాన్నిచ్చిందన్నారు. అప్పటి నుంచి రెట్టింపు ఉత్సాహంతో పని చేశారని అన్నారు. యువగళం పాదయాత్రే తమను అధికారంలోకి తెచ్చిందన్నారు. కూటమికి 164 సీట్లు వచ్చాయంటే అందులో నారా లోకేష్ యువగళం పాదయాత్ర పాత్ర ఎంతగానో ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

**పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో..**

పాణ్యం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే చరితారెడ్డి యువనేత లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్వి రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, నాయకులు నాగేశ్వర రెడ్డి, యశ్వంత్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అర్బన్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ యాదవ్, చిన్నటేకూరు శేషగిరి, రామాంజనేయులు, జనసేన బజారన్న, పుడిచెర్ల శివన్న, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆదోని నియోజకవర్గంలో**

ఆదోని: టీడీపీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఆదోని టీడీపీ నాయకులు సీనియర్ ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ.. 2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ చారిత్రాత్మక యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పునకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారన్నారు. యాత్రలో భాగంగా 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రజలు, కార్యకర్తల సమస్యలను లోకేష్ నేరుగా విన్నారని అన్నారు. అనేక అడ్డంకులు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ నారా లోకేష్ ఉక్కు సంకల్పంతో సాగిన పాదయాత్ర టీడీపీ విజయానికి కీలకంగా నిలిచిందని ప్రశంసించారు.



**మంత్రాలయంలో..**

మంత్రాలయం: లోకేష్ యువగళం నేటితో రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కార్యాలయంలో ఎన్.రాఘవేంద్రరెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పంలో శ్రీ వరదరాజ స్వామి పాదాల చెంత నుంచి మొదలెట్టిన యువగళం ఈరోజు రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన ఒక అద్భుతం అన్నారు. ఏపీ రాజకీయ యవనికపై చెరగని సంతకమే ఈ యువగళం అన్నారు. చరిత్రాత్మక పాదయాత్ర మొదలై ఇప్పటికి రెండేళ్లయిన సందర్భంగా ఆయన పాదయాత్రలో ప్రజల కన్నీళ్లు, కష్టాలు, నిరాశ, నిస్పృహాలతో కొట్టిమిట్టాడుతున్న ప్రజలకు నేనుంటున్నానంటూ జనంలో నడిచిన గొప్ప వ్యక్తే లోకేష్ బాబు అన్నారు.

**పత్తికొండలో కేక్ కట్ చేసిన నాయకులు**

పత్తికొండ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు పత్తికొండ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు వైసిపి అరాచకాలను ఎండగడుతూ నారా లోకేష్ చేసిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఓవైపు ప్రజలను చైతన్య పరుస్తూ మరో వైపు ప్రజల ఇబ్బందులు తెలుసుకుంటూ ముందుకు సాగారన్నారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చాక ఆ సమస్యలు పరిష్కరించేందుకు నడుంబిగించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో టీడీపీ నేతల సంబరాలు**

శ్రీశైలం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర నేటితో రెండేళ్ళు పూర్తి అయిన సందర్భంగా.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలోని గౌడ్ సెంటర్ కేక్ కట్ చేశారు. ఈ సంబరాల్లో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చంద్రబాబు సుపరిపాలనకు లోకేష్ పాదయాత్ర నాంది**

పుట్టపర్తి: చంద్రబాబు సుపరిపాలనకు లోకేష్ పాదయాత్ర నాంది అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, జగన్ అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగళం యాత్ర చేపట్టారని తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శ్రీకారం చుట్టి 97 నియోజకవర్గాల్లో 226 రోజులు సాగిందని అన్నారు. ఈ యాత్ర సాగిన 90 నియోజకవర్గాల్లో టిడిపి కూటమి అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. అప్పట్లో నారా లోకేష్ పాదయాత్రకు వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కల్పించినా ఏమాత్రం నారా లోకేష్ వెనక్కి తగ్గలేదన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు పట్టభద్రుల ఎన్నికలు రాయలసీమలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపే వైసిపి పాలనకు పతనం మొదలైందని అన్నారు. రాష్ట్రంలో నిరుత్సాహంలో ఉన్న టీడీపీ క్యాడర్‌కు నారా లోకేష్ యువగళం యాత్ర ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. నారా లోకేష్ ,చంద్రబాబు ఇచ్చిన కొండంత ఉత్సాహమే టీడీపీ కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహంతో సార్వత్రిక ఎన్నికల్లో పని చేశారని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రే ఏపికి వెలుగులు నింపిందని అన్నారు.






# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

## ◆పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
## ◆చంద్రబాబు, లోకేష్ కృషితో
## ◆దావోస్ పర్యటన విజయవంతం
## ◆ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టీకరణ

ప్రొద్దుటూరు (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనం వైపు నుండి ప్రస్తుతం కూటమి పాలనలో, సీఎం చంద్రబాబు నాయకత్వంలో పురోగమనం వైపు అడుగులు వేస్తోందని, అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ప్రొద్దుటూరులో సోమవారం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ, 7 నెలల కూటమి పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని అన్నారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనలో పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించారని అన్నారు. దాదాపు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏ.ఐ ని అభివృద్ధి పరచడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీలో పరిశ్రమలు నెలకొల్పుతామని మాట ఇచ్చిన పారిశ్రామికవేత్తలను నాడు జగన్‌రెడ్డి అధికార అహంభావంతో వారిని చులకనగా చూశారని విమర్శించారు. ఆర్థికంగా 30 సంవత్సరాలు వెనకపడ్డ రాష్ట్రాన్ని బాబు ముందుకు తీసుకొని వెళ్లనున్నారని అన్నారు. రాష్ట్రం కష్ట సమయంలో బాబును ప్రజలు ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని అన్నారు.

**పారిశ్రామిక రంగానికి వెలుగులు: దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం: గత వైసీపీ పాలనలో అంధకారంలో ఉన్న పారిశ్రామిక రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగులు తెస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.దావోస్ పర్యటన విజయవంతం కావడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, పలువురు నేతలతో కలిసి ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్ రెడ్డి నిర్వాకానికి పారిశ్రామిక రంగం కుదేలైందన్నారు. కనీసం ఒక్క పరిశ్రమ తేలేదు.. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. వారు ఐదేళ్లలో చేయలేనిది.. ఏడు నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సాధించారని అన్నారు. ఇంటింటికీ పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ లక్ష్యమని అన్నారు. గతంలో పరిశ్రమలు రావాలంటే వాటాలు, కమీషన్ల కోసం వేధించారని మండిపడ్డారు. పరిశ్రమలు తీసుకురావడంలో చంద్రబాబు, లోకేష్ సక్సెస్ అయ్యారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

**రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు: ఎమ్మెల్యే పల్లె**

పుట్టపర్తి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 మాసాల్లో రూ.6.33 లక్షల కోట్లు పెట్టుబడులకు ప్రముఖ కంపెనీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పందాలు చేసుకోవడం ఒక చరిత్ర అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఇందులో సుమారు నాలుగు లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించేలా చర్యలు తీసుకొంటున్నారని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు యువనేత నారా లోకేష్ రాష్ట్ర మంత్రిగా మొక్కవోని పట్టుదలతో రాష్ట్ర అభివృద్ధితోపాటు రాష్ట్రంలో ప్రముఖ కంపెనీల ఏర్పాటుకు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన ధ్యేయంగా శాయశక్తుల కృషి చేస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు తరపున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**దావోస్ పర్యటన విజయవంతం**

మంత్రాలయం: రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు, నారా లోకేష్ దావోస్ పర్యటన విజయంతం అయిందని మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అన్నారు. టీడీపీ కార్యాలయంలో ఇంచార్జ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారని తెలిపారు. రాయలసీమలో 3803 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారంటే అది చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమైందన్నారు.

# మహారాష్ట్రలో విజృంభిస్తున్న జీబీఎస్ వ్యాధి

## ◆తొలి మరణం నమోదు
## ◆పుణేలో వందకు పైగా బాధితులు
## ◆అప్రమత్తమైన ప్రభుత్వం





ముంబై: మహారాష్ట్రలో గుల్లెయిన్ బారే సింర్డోమ్ (జీబీఎస్) వ్యాధి విజృంభిస్తోంది. తొలి మరణం ఊడా నమోదైనట్లు తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణమని ఆరోగ్యశాఖ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో సింర్డోమ్ బారినపడుతున్న రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికి పైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సింర్డోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు.

### పుణేలో పెరుగుతున్న రోగులు

ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సింర్డోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పూణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పూణేలోని సింఘాడ్ రోడ్డులో గరిష్ఠ సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేక నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇళ్లు పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇళ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి.

### జీబీఎస్ లక్షణాలు..

గుల్లెయిన్ బారే సింర్డోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారిపోతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు సూచించారు.

ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు. బాధితుల్లో 80 శాతం మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆరు నెలల్లో స్వతహాగా నడవగలరు. మరికొంతమందికి మాత్రం ఆ సమయం ఏడాది లేక అంతకంటే ఎక్కువ కూడా కావొచ్చు. ఇక ఈ చికిత్స ఖర్చుతో కూడుకున్నది. ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఒక్కొక్కటి వేలల్లో ఉంటాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఊరట కలిగించే ప్రకటన చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా జీబీఎస్ చికిత్స అందిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

# అమల్లోకి వచ్చిన ఉమ్మడి పౌర స్మృతి!


## ◆యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్



డెహ్రాడూన్: బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి సోమవారం అమల్లోకి వచ్చింది. దీంతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించింది. ఈ సందర్భంగా ప్రతి ఏటా జనవరి 27ని ఉత్తరాఖండ్‌లో యూసీసీ డేగా జరుపుకోనున్నట్లు సీఎం పుష్కర్‌సింగ్ ధామి ప్రకటించారు.

గతేడాది ఫిబ్రవరి 7న యూసీసీ బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం పొందింది. 2024, మార్చి 11 ఆ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం చెప్పిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని ఈ ఏడాది జనవరిలో పూర్తిగా అమలు చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు. కాగా, పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటి నుంచి గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది.

- ఉత్తరాఖండ్ నివాసితులకు కులం, మతంతో సంబంధం లేకుండా చట్టం వర్తిస్తుంది.
- వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగ సమానత్వాన్ని సాధించేలా ఉంటుంది.
- వివాహం చేసుకోవాలంటే పురుషులకు కనీస వయస్సు 21, స్త్రీలకు 18 సంవత్సరాలు ఉండాలి.
- వివాహ నమోదు తప్పనిసరి.
- భాగస్వామి నుంచి విడిపోయిన మహిళకు భరణం పొందే హక్కు ఉంటుంది.
- అన్ని మతాల్లో బహుభార్యత్వాన్ని నిషేధిస్తున్న బిల్లు.. ఆయా మతాల వారిని తమ ఆచారాల ప్రకారం వివాహాలు చేసుకోవచ్చు.
- హలాల్ విధానంపై కూడా నిషేధం విధించారు.
- సహజీవనం చేయాలనుకొనే వ్యక్తులు వారి వివరాలు రిజిస్టర్ చేసుకోవాలి.
- చట్టాన్ని అతిక్రమిస్తే జైలు శిక్ష, జరిమానా విధిస్తారు.
- సహజీవనం ద్వారా పుట్టిన బిడ్డకు చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది.
- త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్)లో పని చేస్తున్నవారు, యుద్ధంలో నిమగ్నమై ఉన్నవారి కోసం ప్రివిలేజ్డ్ విల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని వీలునామాను వేగంగా, సులువుగా రూపొందించవచ్చు.



# మహా కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

## ◆నేటికి 14 కోట్ల మంది పుణ్యస్నానాలు
## ◆త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 14 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది.

కుంభమేళా ప్రారంభమైన జనవరి 13 నుంచి 26వ తేదీ వరకూ త్రివేణీ సంగమంలో 13.21 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించింది. అందులో 10 లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు పేర్కొంది. ఇక సోమవారం ఉదయం 8 గంటల వరకూ దాదాపుగా 46.64 లక్షల మంది స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు (అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హెూం మంత్రి అమిత్ సోమవారం ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురువు బాబారాందేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు.

# వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం



న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలనకు ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ పలు సవరణలతో బిల్లుకు సోమవారం ఆమోదం తెలిపింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యారు. జేపీసీ సమావేశానంతరం కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలను వెల్లడించారు. “మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి. సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం. 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం. ఇదే మా చివరి సమావేశం. మెజారిటీ నిర్ణయం ప్రాతిపదికగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. విపక్షాలు సైతం సవరణలు సూచించాయి. ప్రతి సవరణను ఓటింగ్‌కు పెట్టాం. అయితే వారు సూచించిన సవరణలను సమర్థిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి” అని జగదాంబిక పాల్ తెలిపారు.

ఇదిలావుండగా కమిటీలో తాము సూచించిన మార్పులు తిరస్కరణకు గురికావడంపై ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని అన్నారు. తమ వాదనలు వినలేదని, నియంతృత్వ ధోరణిలో జగదాంబికా పాల్ వ్యవహరించారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. “మేము ఏదైతే ఊహించామో ఇవాళ అదే జరిగింది. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించ లేదు. నిబంధలు, విధి విధానాలను పాటించలేదు. సవరణలపై క్లాజ్ బై క్లాజ్ చర్చించాలని మేము కోరినప్పటికీ మమ్మల్ని మాట్లాడనీయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినం” అని బెనర్జీ అన్నారు. అయితే బెనర్జీ ఆరోపణలను పాల్ తోసిపుచ్చారు. మొత్తం ప్రక్రియ అంతా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందని, మెజారిటీ అభిప్రాయాలను కమిటీ ఆమోదించిందని చెప్పారు. వక్ఫ్ చట్టం-1995లో పలు మార్పులు చేస్తూ కేంద్రం గత ఆగస్టులో బిల్లు తీసుకువచ్చింది. అనంతరం బిల్లు పరిశీలనను 21 మంది సభ్యులతో కూడిన జేపీసీకి అప్పగించింది.

### బీజాపూర్ జిల్లాలో ఇన్‌ఫార్మర్‌ను కొట్టి చంపిన మావోయిస్టులు

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. ఇన్‌ఫార్మర్ నెపంతో ఓ 41 ఏళ్ల వ్యక్తిని మావోయిస్టులు కొట్టి చంపారు. మావోయిస్టులకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నాడనే అనుమానంతో అతన్ని చంపేశారు. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించారు. మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన వ్యక్తిని భద్రు సోడిగా పోలీసులు గుర్తించారు. బైరాంఘర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కేశముండి గ్రామ వాసి భద్రు అని తెలిపారు. ఇక భద్రు మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భద్రును చంపిన ప్రదేశంలో మావోయిస్టులు ఒక లేఖను వదిలి వెళ్లిపోయారు. సోడి యాంటీ మావోయిస్టు సివిల్ మిలిషియా సల్వా జుడుం మూవ్‌మెంట్‌లో యాక్టివ్‌గా పాల్గొన్నారని ఆ లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు.

# హసీనా కుటుంబమే టార్గెట్

## డబ్ల్యుహెచ్‌వో నుంచి వాజెద్‌ను తప్పించేందుకు కేసులు

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు యూనస్ సర్కారు ఏమాత్రం వెనుకాడటం లేదు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమె కుటుంబసభ్యుల పేర్లను చేర్చిన బంగ్లా తాత్కాలిక సర్కారు, తాజాగా ఆమె కుమార్తె సైమా వాజెద్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవి నుంచి తప్పించేలా పావులు కదుపుతోంది. ప్రస్తుతం సైమా డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయాసియా ప్రాంతీయ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్నారు. వృత్తిరీత్యా సైకాలజిస్ట్ అయిన సైమా.. నాడీ సంబంధ రుగ్మతలపై పనిచేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమెను ప్రాంతీయ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. దీంతో 2024 జనవరిలో ఆమె బాధ్యతలు చేపట్టారు. బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందిన యాంటీ కరెప్షన్ కమిషన్ (ఏసీసీ) సంస్థ తన దర్యాప్తులో సైమాపై పలు ఆరోపణలు చేసింది. ఇక చర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ సంస్థ పావులు కదుపుతోంది. "ఆమెను డబ్ల్యూహెచ్‌వో పదవి నుంచి తప్పించేందుకు ఏసీసీ ఇప్పటికే పలు చర్యలు తీసుకొంది. ఇందులోభాగంగా ఏసీసీ దేశంలోని వైద్య, విదేశాంగ శాఖలకు లేఖలు పంపేందుకు అంతా సిద్ధం చేశాం" అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు షేక్ హసీనాను అరెస్టు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అవసరమైతే అంతర్జాతీయ మద్దతు కూడగడతామని వెల్లడించింది. ఈక్రమంలో అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఇక ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ న్యూఢిల్లీకి పలుమార్లు లేఖలు రాసింది.





# ఇరాన్ చేతిలో ఏఐ క్షిపణులు!

## గల్ఫ్ ప్రాంతంలో మోహరింపు

కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే అత్యాధునిక క్షిపణులను ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలో మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ రంగ మీడియా వెల్లడించింది. "ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ ఘెహమ్, అల్మాస్ క్షిపణులను ప్రయోగించింది. ఇవి కృత్రిమ మేధ ఆధారంగా పనిచేస్తాయి. ప్రయోగం సందర్భంగా ఇవి విజయవంతంగా లక్ష్యాలను ఛేదించాయి" అని ఐఆర్ఎన్ఏ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఘెహమ్, అల్మాస్ క్షిపణులను ఇరాన్ దేశీయంగానే అభివృద్ధి చేసింది. ఇటీవల బుషెహర్, ఖుజెస్థాన్ ప్రాంతాల్లో వరుసగా చేపట్టిన యుద్ధ విన్యాసాల్లో వీటి సామర్థ్యాన్ని పరీక్షించింది. ఈ ప్రాంతంలో ఆ దేశ అణు విద్యుత్తు ప్లాంట్ ఉండటంతోపాటు.. పెట్రోకెమికల్ కాంప్లెక్సులున్నాయి. ఇప్పటికే ఇరాన్ కృత్రిమమేధ సాయంతో వెయ్యి కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. ఏఐపై పట్టు సాధించాలని ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీఖమేనీ వెల్లడించిన నేపథ్యంలో ఈ పరీక్షలు జరగడం విశేషం. 1979నుంచి ఈ దేశం వరుసగా పలురకాల మిసైల్స్‌ను అభివృద్ధి చేస్తూ వస్తోంది.



# కాల్పుల విరమణ ఉల్లంఘన

- దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ కాల్పులు
- 22మంది దుర్మరణం

హిజ్బుల్లా -ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురైంది. దక్షిణ లెబనాన్‌లో ఆదివారం ఇజ్రాయెల్ దళాలు జరిపిన కాల్పుల్లో 22 మంది పౌరులు మృతి చెందారు. 124 మందికి పైగా గాయాలపాలయ్యారు. ఒప్పందం ప్రకారం.. దక్షిణ లెబనాన్‌లోని గ్రామాలనుంచి ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) వైదొలగాలి. అయితే గడువు దాటినా ఇంకా తన దళాలను ఉపసంహరించలేదు. ఈ నేపథ్యంలో వేల సంఖ్యలో ప్రజలు.. తమ గ్రామాలకు, పట్టణాలకు ఆదివారం తిరిగివచ్చారు. ఇందులో కొందరు హిజ్బుల్లా జెండాలు పట్టుకొని ఇజ్రాయెల్ దళాలున్న ప్రాంతాల్లోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. దీంతో ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. అమెరికా, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో 14 నెలలుగా సాగుతున్న ఘర్షణకు నవంబరులో హిజ్బుల్లా -ఇజ్రాయెల్ ముగింపు పలికిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణకు అవి ఒప్పందం చేసుకున్నాయి.

# వైంటాడుతున్న ట్రంప్



చెప్పినట్టుగానే అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అక్రమ వలసదారుల్ని గుర్తించే క్రమంలో గురుద్వారాలనూ వదలడం లేదు. హెమ్‌ల్యాండ్ సెక్యూరిటీకి చెందిన అధికారులు న్యూయార్క్ న్యూజెర్సీల్లోని ఈ ప్రార్థనా మందిరాల్లోనూ తనిఖీలు చేయడంపై సిక్కు సంస్థలు మండిపడుతున్నాయి. గురుద్వారాల పవిత్రతకు ఈ చర్య ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. వేర్పాటువాదులు, అధికారిక పత్రాలు లేని వలసదారులు వీటిని ఉపయోగించుకోవచ్చంటూ అమెరికా స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. "ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకూ వందలమంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతి పెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికలలో ట్రంప్ తానిచ్చిన హామీని నెరవేరుస్తున్నారు" అని ఇదివరకు వైట్ హౌస్ వెల్లడించింది. మరోవైపు, అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అది పలురకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది. అయితే, వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికా/ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చే వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. సంబంధిత డాక్యుమెంట్లను తమతో పంచుకుంటే వాటిని పరిశీలించి స్వదేశానికి తీసుకువస్తామని పేర్కొంది.



# ఒకరికొకరం అన్నట్టుండాలి

## భారత్‌తో సంబంధాలపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్యా

భారత్, చైనాలు పరస్పర మద్దతు, లక్ష్య సాధనలకు ప్రాధాన్యమివ్వాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్యా అభిప్రాయపడ్డారు. భారత్ విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీతో ఆయన నేడు బీజింగ్‌లో సమావేశమ్యారు. పరస్పరం అనుమానాస్పద దృష్టితో చూడటం, దూరంగా ఉంచడంవల్ల ప్రయోజనం లేదన్నారు. గతేడాది జిన్‌పింగ్- మోదీ మధ్య జరిగిన సమావేశం తర్వాత పరిణామాల్లో వేగంగా మార్పులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. "అవకాశాలను ఇరుపక్షాలు అందిపుచ్చుకోవాలి. ఇద్దరూ ఒక అడుగు ముందుకేయాలి. మరిన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. ఇరు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాల ఆధారంగానే సంబంధాలుంటాయి" అని వెల్లడించారు. ఆదివారం విక్రమ్ మిస్త్రీ బీజింగ్ చేరుకొన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఇంటర్నేషనల్ డిపార్ట్‌మెంట్ అధిపతి లూజియాన్‌చావ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరుపక్షాలు ఒప్పందాల అమలుపై అభిప్రాయాలను పంచుకొన్నాయి. ఆ తర్వాత ఆ దేశ విదేశాంగ శాఖ సహాయ మంత్రి సన్ వీడాంగ్తో భేటీ అయ్యారు. ఇరుదేశాలకు చెందిన ఉన్నతాధికారులు ఒకే నెలలో రెండుసార్లు సమావేశం కావడం విశేషం. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నాలుగేళ్లుగా కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగుతుందని, ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చని రెండు దేశాలు ఒప్పందంలో పేర్కొన్నాయి. దానిలో భాగంగా కీలక ప్రాంతాలనుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ వర్గాలు ఇటీవల వెల్లడించాయి.

# కొలంబియా యూ టర్న్

## ట్రంప్ నిబంధనలకు ఓకే

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తూ.. ప్రత్యేక విమానాల్లో వారిని స్వదేశాలకు పంపించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ చర్యలను ముందుగా వ్యతిరేకించిన కొలంబియా అనంతరం వెనక్కి తగ్గి అగ్రరాజ్యం పెట్టిన నిబంధనలకు అంగీకరించిందని వైట్ హౌస్ పేర్కొంది.



కొలంబియా వెనక్కి తగ్గి స్వదేశానికి తిరిగి వచ్చిన పౌరులను ఆహ్వానించడంతో తాము ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలిపివేయనున్నట్లు అమెరికా ప్రకటించింది. "అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించడానికి అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. యూఎస్‌లో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కి పిలుపించుకోవడానికి ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకొని మాకు సహకరించాలి" అని వైట్‌హౌస్ పేర్కొంది. అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను ప్రత్యేక విమానాల్లో వారివారి స్వదేశాలకు పంపడానికి అగ్రరాజ్యం అనుసరిస్తున్న తీరుపై పలు దేశాలనుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇలా వలసదారులను తీసుకొచ్చే విమానాలను తమ దేశంలోకి అనుమతించమని కొలంబియా తేల్చి చెప్పింది. "కొలంబియా వలసదారులను తీసుకువచ్చే అమెరికా విమానాలను దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నా' అని ఆ దేశాధ్యక్షుడు గుస్తావో పెట్రో ఇటీవల పేర్కొన్నారు.



## దేశవాళీ క్రికెట్‌లో రీఎంట్రీకి సిద్ధమైన విరాట్ కోహ్లీ!

దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సిద్దమయ్యాడు. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కోహ్లీ దేశవాళీ క్రికెట్ ఆడబోతున్నాడు. ఢిల్లీ తరఫున రైల్వేస్ జట్టుతో జరిగే మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. సౌరాష్ట్రతో జరిగిన గత మ్యాచ్‌లోనే విరాట్ కోహ్లీ బరిలోకి దిగాల్సి ఉంది. కానీ మెడనొప్పి కారణంగా కోహ్లీ ఆ మ్యాచ్ ఆడలేకపోయాడు.

టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కఠిన నిబంధనలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ముఖ్యంగా అందుబాటులో ఉన్న అంతర్జాతీయ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాలనే రూల్‌ను తీసుకొచ్చింది. దాంతో స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ బరిలో నిలిచారు.

రంజీ ట్రోఫీ 2024-25 సెకండ్ ఫేజ్ తొలి మ్యాచ్‌లోనే రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా వంటి ఆటగాళ్లు బరిలోకి దిగారు. కోహ్లీ సైతం ఆడేందుకు సన్నదమవుతున్నాడు. భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ పర్యవేక్షణలో కోహ్లీ రెడీ అవుతున్నాడు.

ముఖ్యంగా తన ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీల బలహీనతను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలకే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ఐదు టెస్ట్‌లు..9 ఇన్నింగ్స్‌ల్లో 8 సార్లు కోహ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలకే వెనుదిరిగాడు.

ఈ క్రమంలోనే ఆ బంతులను సమర్థవంతంగా ఎదుర్కోవడంపై కోహ్లీ ఫోకస్ పెట్టాడు. సంజయ్ బంగర్ పర్యవేక్షణలో గంటల కొద్దీ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ తరఫున ఆడేందుకు సిద్దమైన కోహ్లీకి ఆ జట్టు సారథ్య బాధ్యతలు ఇచ్చేందుకు ఆ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ సిద్దమైంది. కానీ కెప్టెన్సీకి కోహ్లీ నిరాకరించినట్లు తెలుస్తోంది.

గత మ్యాచ్‌కు ముందు రిషభ్ పంత్‌కు కూడా డీడీసీఏ కెప్టెన్సీ ఆఫర్ ఇవ్వగా.. అతను కూడా నిరాకరించాడు. జట్టులోని ఆటగాళ్లపై అవగాహన లేదని, టీమ్‌పై పట్టు లేదని పంత్ తెలిపినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా కోహ్లీ కూడా ఇదే విషయాన్ని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. రంజీ ట్రోఫీలో ఢిల్లీ ఆయుష్ బదోని సారథ్యంలో ఆడుతోంది. గత మ్యాచ్‌లో పంత్ దారుణంగా విఫలమయ్యాడు. దాంతో ఢిల్లీ ఓటమిపాలైంది. కోహ్లీ రీఎంట్రీతోనైనా ఢిల్లీ విజయం సాధిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

# సిరీస్ పట్టేస్తారా?

- నేడు భారత్-ఇంగ్లాండ్ మూడో టీ 20
- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో టీమిండియా

రాజ్‌కోట్ వేదికగా మంగళవారం భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడో టీ20 జరగనుంది. ఐదు మ్యాచ్‌ల ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న టీమిండియా ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను చేజిక్కించుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరోపక్క వరుస పరాజయాలతో చతికిలపడిన ఇంగ్లండ్ ఈ మ్యాచ్‌లో నైనా విజయం సాధించి పోటీలో నిలవాలనే పట్టుదలతో మ్యాచ్‌కు 24 గంటల ముందే తుది జట్టును ప్రకటించింది.

తొలి రెండు మ్యాచ్‌లకు కూడా ఇంగ్లండ్ ఇలానే మ్యాచ్‌కు 24 గంటల ముందే తుది జట్టు వివరాలను వెల్లడించిన విషయం తెలిసిందే. హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మరోసారి తన దూకుడును కనబర్చాడు. రెండు మ్యాచ్‌ల్లో ఓడినా మెక్‌కల్లమ్ వెనకడుగు వేయడం లేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టీ20లో చిత్తయిన ఇంగ్లండ్.. చెన్నై వేదికగా హెూరాహెూరీగా సాగిన రెండో టీ20లో మాత్రం తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. ఈ క్రమంలోనే మూడో టీ20కి ఎలాంటి మార్పులు చేయలేదు. చెన్నై టీ20లో బరిలోకి దిగిన జట్టునే కొనసాగించింది. ఈ మ్యాచ్‌తోనే జట్టులోకి వచ్చిన జేమీ స్మిత్, బ్రైడన్ కార్స్‌లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. దాంతో వారిని జట్టులో కొనసాగించింది.

తొలి రెండు మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలమైన ఫిల్ సాల్ట్, బెన్ డకెట్‌లకు ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇచ్చింది. విధ్వంసకర ఓపెనర్ అయిన ఫిల్ సాల్ట్.. తొలి రెండు టీ20ల్లో వరుసగా 0, 6 పరుగులు మాత్రమే చేశాడు. బెన్ డకెట్ 4, 3 పరుగులే చేసి వెనుదిరిగాడు.

విధ్వంసకర ఆల్‌రౌండర్ లైమ్ లివింగ్ స్టోన్ కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. తొలి టీ20లో డకౌట్ అయిన అతను రెండో టీ20లోనూ



నిరాశపరిచాడు. అతని వైఫల్యం ఇంగ్లండ్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తీ బౌలింగ్‌ను ఇంగ్లండ్ ఆడలేకపోతుంది.

కనీసం మూడో టీ20లోనైనా రాణించి సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది. మరోవైపు తొలి రెండు మ్యాచ్‌ల తరహాలోనే మూడో టీ20లోనూ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది.

**ఇంగ్లండ్ తుది జట్టు:**

బెన్ డకెట్, ఫిల్ సాల్ట్(కీపర్), జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, జామీ ఓవర్టన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

## పాక్‌పై వెస్టిండీస్ సంచలన విజయం..

ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌లో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్‌కు షాక్ తగిలింది. పాక్‌పై విండీస్ 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్ ను 1-1తో సమం చేసింది. పాకిస్థాన్ గడ్డపై కరేబియన్ జట్టు 35 ఏళ్లకు టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం విశేషం. దీనికంటే ముందు విండీస్ 1990 నవంబర్‌లో పైసలాబాద్‌లో జరిగిన టెస్టులో పాకిస్థాన్‌పై గెలిచింది. తర్వాత 1997, 2006లో పాక్ పర్యటనకు వెళ్లినా ఒక్క విజయం సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. మళ్లీ ఇన్నాళ్లకు పాక్ గడ్డపై గెలిచి సంచలనం సృష్టించింది.

254 పరుగుల ఛేదనలో 76/4తో సోమవారం (మూడో రోజు) ఆటను ప్రారంభించిన పాకిస్థాన్.. 133 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో బాబర్ అజామ్ (31) టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ (25), కమ్రాన్ గులాం (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ ఆఘా (15) పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ స్పిన్నర్లు జోమెల్ వారికన్ (5/35), కెవిన్ సింక్లైర్ (3/61), గుడాకేష్ మోటీ (2/35) పాక్‌ను దెబ్బకొట్టారు. ఈ మ్యాచ్‌లో విండీస్ గెలవడం అద్భుతమే అని చెప్పాలి. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో 38/7 పీకల్లోతు కష్టాల్లో పడిన ఆ జట్టును టెయిలెండర్లు గుడాకేష్ మోటీ (55), కెమర్ రోచ్ (25), వారికన్ (36)లు ఆదుకున్నారు. దీంతో ఆ జట్టు 163 పరుగులు చేసి మళ్లీ పోటీలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 244 పరుగులు చేసింది. పాక్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 154 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 133 రన్స్‌కు కుప్పకూలింది.

## అరుదైన ఘనత సొంతం చేసుకున్న జస్‌ప్రీత్ బుమ్రా..



### ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. గతేడాది టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జస్‌ప్రీత్ బుమ్రాను ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024గా ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది.

గతేడాది అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్, శ్రీలంక ప్లేయర్ కామిందు మెండిస్, ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌లను వెనక్కి నెట్టి బుమ్రా ఈ అవార్డును అందుకున్నాడు. ఈ క్రమంలో టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకున్న ఆరో భారత క్రికెటర్‌గా బుమ్రా నిలిచాడు.

రాహుల్ ద్రవిడ్(2004), గౌతమ్ గంభీర్(2009), వీరేంద్ర సెహ్వాగ్(2010), రవిచంద్రన్ అశ్విన్(2016), విరాట్ కోహ్లీ(2018) బుమ్రా కంటే ముందే ఈ అవార్డ్ అందుకున్నారు. అయితే ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచిన తొలి పేసర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా చరిత్రకెక్కాడు.

ఐసీసీ టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024లోనూ బుమ్రా చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. గతేడాది టెస్ట్‌ల్లో బుమ్రా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 13 టెస్ట్‌ల్లో 71 వికెట్లు పడగొట్టాడు. గతేడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డ్ సృష్టించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనే బుమ్రా 32 వికెట్లు పడగొట్టాడు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్‌లో వెన్ను గాయానికి గురైన బుమ్రా.. ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్నాడు. అతని గాయాన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేసిన భారత జట్టులో బుమ్రాకు చోటు దక్కింది. కానీ అతని ఫిట్‌నెస్ అప్‌డేట్‌పై అతను ఆడేది ఆధారపడి ఉంది.

జస్‌ప్రీత్ బుమ్రా కోలుకుంటే టీమిండియాకు కలిసి రానుంది. అతను అందుబాటులోకి రాకుంటే టీమిండియాకు ఎదురుదెబ్బ తగలనుంది.

## చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన..

### - ఐసీసీ మేటి వన్డే ప్లేయర్‌గా ఎంపిక!




భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది వన్డేల్లో స్మృతి మంధాన అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో ఐసీసీ.. ఆమెను మేటి వన్డే ప్లేయర్‌గా ఎంపిక చేసింది. గతేడాది వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు, శతకాలు చేసిన మహిళా బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచిన విషయం తెలిసిందే.

మంధాన 13 ఇన్నింగ్స్‌ల్లో 57.86 సగటుతో 747 పరుగులు చేసింది. ఇందులో నాలుగు శతకాలు ఉన్నాయి. 95 ఫోర్లతో పాటు 6 సిక్స్‌లు కొట్టింది. ఈ అత్యుత్తమ ప్రదర్శనతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మంధాన తర్వాత లౌరా వోల్వార్డ్(697), టామీ బ్యూమోంట్(554), హీలీ మాథ్యూస్(469) ఉన్నారు.

స్మృతి మంధాన అసాధారణ ప్రదర్శనతో ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అర్హత సాధించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో మంధాన 24 ఇన్నింగ్స్‌ల్లో 1358 పరుగులు చేసింది.

మంధాన సూపర్ బ్యాటింగ్‌తో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 3-0తో గెలుచుకుంది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ సాధించింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 105 పరుగులతో రాణించింది. ఈ ప్రదర్శనతోనే ఐసీసీ.. మంధానను మేటి వన్డే ప్లేయర్‌గా ఎంపిక చేసింది.

ఐసీసీ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ప్లేయర్‌గా ఎంపికవ్వడం స్మృతి మంధానకు ఇది రెండో సారి. 2018లోనూ ఆమెకు ఈ అవార్డ్ వరించింది. అంతేకాకుండా 2018, 2021లో స్మృతి మంధాన ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ఇయర్‌గా నిలిచింది. ఈ సారి కూడా ఐసీసీ వుమెన్స్ ప్లేయర్ ఆఫ్ ది అవార్డ్ రేసులో మంధాన ఉంది. కానీ ఆమెకు న్యూజిలాండ్ ప్లేయర్ అమెలియా కేర్‌తో పోటీ నెలకొంది. మహిళల టీ20 ప్రపంచకప్ 2024ను న్యూజిలాండ్ గెలవడంలో అమెలియా కేర్ కీలక పాత్ర పోషించింది.




# 'ఛావా' డ్యాన్స్ తొలగిస్తున్నాం..

తన కొత్త సినిమా 'చావా'లోని శంభాజీ మహారాజ్ పాత్రకు సంబంధించిన డ్యాన్స్ సీక్వెన్సును తొలగిస్తామని దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెలిపారు. మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ ఠాక్రేతో సమావేశం తర్వాత ఆ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. "రాజ్ ఠాక్రే పుస్తకాలు బాగా చదువుతారు. అధ్యయనం చేస్తుంటారు. అందుకే ఆయన సలహాలు, సూచనలతో.. శంభాజీ మహారాజ్ లెజిమ్ డ్యాన్స్ చేసినట్టు చిత్రీకరించిన దృశ్యాలు తొలగించాలని నిర్ణయించుకున్నా. 'చావా' పుస్తకం హక్కులు మేం తీసుకున్నాం. అందులో ఉన్నదే చూపించే ప్రయత్నం చేశాం. లెజిమ్ డ్యాన్స్ మహారాష్ట్ర సంస్కృతిలో ఓ భాగం. కానీ, శంభాజీ మహారాజ్ కంటే డ్యాన్స్ మాకు పెద్ద విషయం కాదు" అని పేర్కొన్నారు. పలువురు చరిత్రకారులకు ఈనెల 29న ప్రత్యేకంగా సినిమాని ప్రదర్శిస్తామని, వారి సలహాలూ తీసుకుంటామని తెలిపారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న



సందర్భంగా చిత్ర బృందం ఇటీవల ట్రైలర్ విడుదల చేసింది. అందులోని డ్యాన్స్ సన్నివేశంపై విమర్శలు వచ్చాయి. తాజాగా.. మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సావంత్ అసహనం వ్యక్తం చేశారు. ఆ సీన్‌ను డిలీట్ చేయాలని డిమాండ్ చేశారు. మహారాజ్ కీర్తిని తక్కువ చేస్తే తాము సహించమన్నారు. వివాదానికి దారి తీసిన సన్నివేశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ.. చరిత్రను వక్రీకరించడం సరికాదన్నారు.

# ప్రభాస్ ఫస్ట్ లుక్‌కు డేట్ ఫిక్స్

టాలీవుడ్ హీరో మంచు విష్ణు నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కన్నప్ప' భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఈ సినిమాను బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి మైథలాజికల్ చిత్రంగా అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఇక ఈ సినిమాలో భారీ తారాగణం నటిస్తుండటంతో మూవీపై అన్ని భాషల్లోని ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. సినిమాలో అందరి చూపులు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కేమియో పై పడ్డాయి. సినిమాలో ప్రభాస్ ఎలాంటి పాత్రలో




నటిస్తాడా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఈ సినిమాలో ఆయన లుక్ ఎలా ఉంటుందా? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. అయితే, సినిమా నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ను రివీల్ చేసేందుకు 'కన్నప్ప' మేకర్స్ రెడీ అయ్యారు. ఈ మూవీలోని ప్రభాస్ ఫస్ట్‌లుక్‌ను ఫిబ్రవరి 3న రివీల్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ మేరకు సాలిడ్ పోస్టర్‌తో అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. దీంతో సినిమాపై ప్రభాస్ అభిమానులతో పాటు కామన్ ఆడియెన్స్‌లోనూ ఆసక్తి పెరిగింది. సినిమాలో మోహన్‌బాబు, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ వరలక్ష్మీ శరత్ కుమార్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

# చిన్న ఛాన్సివ్వొచ్చుగా..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్‌లో భారీ అంచనాలు ఉన్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఐతే, 'స్పిరిట్' సినిమాలో నటించే అవకాశం ఇవ్వమని సందీప్‌రెడ్డి వంగాను తాను అడిగినట్లు అనిల్ రావిపూడి చెప్పారు. అయితే సందీప్ రెడ్డి వంగా మాత్రం అనిల్ రిక్వెస్ట్‌కి నవ్వుతూ 'మీరు మాకు దొరకరు. సినిమా తర్వాత సినిమా చేస్తావు. యాక్టింగ్ చేసే గ్యాప్ ఇచ్చుకుంటావా?' అని అన్నారట. ఈ విషయాన్ని కూడా అనిల్ రావిపూడి తెలిపారు. అనిల్ రావిపూడి, సందీప్ రెడ్డి వంగా సినిమాల గురించి కూడా కామెంట్స్ చేస్తూ.. 'నేను సందీప్‌లా సినిమాలు తీయలేను. అదేవిధంగా నాలా సందీప్ రెడ్డి వంగా కూడా సినిమాలు తీయలేడు' అంటూ అనిల్ రావిపూడి చెప్పుకొచ్చారు. ఇక స్పిరిట్ సినిమా విషయానికి వస్తే.. ఈ చిత్రాన్ని టి-సిరీస్



మరియు భద్రకాళి పిక్చర్స్ భారీస్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమా కోసం ఇప్పటికే పాటలు కంపోజ్ చేయడం మొదలుపెట్టిన సంగతి తెలిసిందే.

# మిస్‌టీరియస్ రెడీ..!

మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'మిస్టీరియస్' తెలుగు సస్పెన్స్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కింది. అబిద్ భూషణ్ (నాగభూషణం మనవడు), రోహిత్ సహాని, రియాకపూర్ మరియు మేఘనా రాజ్‌పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం త్వరలో విడుదలకానుంది. ఉష మరియు శివాని సమర్పణలో ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఫైనల్ మిక్సింగ్ వర్క్ జరుగుతుంది. ఇక ఆడియో లాంచ్ త్వరలో షెడ్యూల్ చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు మహి కోమటి రెడ్డి మాట్లాడుతూ.. 'మిస్టీరియస్ చిత్రం సస్పెన్స్ మిస్టరీతో ప్రేక్షకులను కట్టిపడేసేలా తెరకెక్కించాం. చిత్రకథ మరియు స్క్రీన్ ప్లే సునిశితంగా రూపొందించిన చిత్రం క్రమక్రమంగా క్లూలను బహిర్గతం చేస్తూ ప్రేక్షకులను చివరి వరకు ఉత్సాహంగా ఉంచుతుంది.



ఈ చిత్రం షాకింగ్ ట్విస్ట్‌లు కథను కొత్త ఎత్తులకు తీసుకెళ్లి వీక్షకులను రంజింపచేస్తుంది. యాక్షన్, థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి' అన్నారు. నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ..'ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్న సినిమాలో మూడు మంచి పాటలున్నాయి. సంగీత దర్శకుడు ఎంఎల్ రాజా మధురమైన సంగీతాన్ని అందించారు. త్వరలోనే ఆడియో రిలీజ్ చేస్తాం. క్లైమాక్స్ వరకు ఉత్కంఠను నింపడంతో ఈ చిత్రం మాస్టర్ క్లాస్‌గా నిలుస్తుంది' అన్నారు.

# అల్లరి.. పల్లవి

టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'తండేల్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాలో యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, అందాల భామ సాయిపల్లవి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా సినిమాలో సాయిపల్లవి పాత్ర ప్రేక్షకులను కట్టిపడేసే విధంగా మేకర్స్ తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో భాగంగా చిత్ర డబ్బింగ్ సమయంలో సాయి పల్లవి దర్శకుడు చందు మొండేటితో చేసిన అల్లరి ఓ వీడియో రూపంలో బయటికొచ్చింది. తాను డబ్బింగ్ చెబుతుంటే దర్శకుడు చందు మొండేటి ఏవో కామెంట్స్ చేస్తున్నాడని.. తనవైపు కెమెరాలు పెట్టి మరీ షూట్ చేయడమేంటని దర్శకుడిని గట్టిగానే ప్రశ్నించింది. దీంతో చందు మొండేటి ఆమెకు దండం పెడుతూ, ఆమెతో కష్టమంటూ సరదాగా కామెంట్స్ చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది.. సినిమా ప్రమోషన్స్‌లో భాగమేనని మరికొందరు కామెంట్ చేస్తున్నారు.

